నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....
శుభోదయ
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 11, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, ఆదివారం - 01 - మార్చి - 2026 , వెల రూ.5/-

## బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు

- 21కి చేరిన మృతుల సంఖ్య
- కాకినాడ జిల్లా సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్ కేంద్రంలో భారీ పేలుడు
- బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు
- పేలుడు ధాటికి పంటపొలాల్లోకి ఎగిరిపడిన మృతదేహాలు
- బాణసంచా పరిశ్రమలో ఇంకా కొనసాగుతున్న పేలుళ్లు
- ఘటనా స్థలంలోనే 18 మంది దుర్మరణం
- మరో 9 మంది పరిస్థితి విషమం
- ఐదు కిలోమీటర్ల మేర వినిపించిన భారీ శబ్దం
- తీవ్రతకు పక్క గ్రామంలోని స్కూల్ స్లాబ్ కు పగుళ్లు



అమరావతి :

కాకినాడ జిల్లా బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడుకు 21 మంది ఆహుతయ్యారు. మండలంలోని వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది.వేట్లపాలెం, జి.మేడపాడు మధ్య పంట పొలాల్లో బాణసంచా తయారు చేస్తున్నారు. అడపా నాని అనే వ్యక్తి పొలాల్లో చదును చేసి బాణసంచా తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారు. వరిపొలాల మధ్య ఎవరూ రాలేని ప్రాంతంలో ఈ బాణసంచా కేంద్రం నిర్వహిస్తున్నారు. ఇక్కడ రోజూ 25 నుంచి 30 మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో ఎక్కువగా మహిళలే ఉన్నారు. ఇవాళ కూడా అధిక సంఖ్యలో మహిళలు బాణసంచా తయారీలో - మిగతా 2 లో

## బాణసంచా పేలుడు ఘటనాస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

- కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణసంచా కేంద్రం పేలుడు
- ఘటనా స్థలాన్ని స్వయంగా పరిశీలించిన సీఎం చంద్రబాబు
- 21 మంది మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి
- క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పిన చంద్రబాబు
- ప్రమాద బాధితులకు ప్రధాని మోదీ పరిహారం ప్రకటన



అమరావతి :

కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ - మిగతా 2 లో

### కాకినాడ జిల్లా బాణాసంచా
## పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

- వేట్లపాలెం బాణాసంచా పేలుడు ఘటనపై జగన్ స్పందన
- ప్రమాదంలో పలువురు మృతి చెందడంపై ఆవేదన
- మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వానికి సూచన
- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్



అమరావతి :

కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న భారీ పేలుడు ఘటనపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన విచారాన్ని తెలియజేశారు.ప్రమాదంలో కార్మికులు మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటువంటి విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే, ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం ప్రకటించాలని జగన్ డిమాండ్ చేశారు. పేలుడు ధాటికి గాయపడిన వారికి వెంటనే మెరుగైన వైద్య సహాయం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.

### ఇరాన్ పై ఇజ్రాయెల్
## మెరుపు దాడులు



- భారతీయులకు ఎంబసీ అడ్వైజరీ
- అప్రమత్తంగా ఉండాలని టెల్ అవీవ్ రాయబారి సూచన
- షెల్టర్లకు సమీపంలోనే ఉండాలని హెచ్చరికలు
- టెహ్రాన్ లోని ఖమేనీ ఆఫీసుకు సమీపంలో క్షిపణి దాడి
- సుప్రీం లీడర్ క్షేమంగానే ఉన్నారన్న అధికారులు

ఢిల్లీ :

ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన మెరుపు దాడులతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తత నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులు అప్రమత్తంగా ఉండాలని టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం హెచ్చరిక జారీ చేసింది. భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, భారత పౌరులకు అవసరమైన సహాయం అందించేందుకు స్థానిక అధికారులతో టచ్‌లో - మిగతా 2 లో


2 లో

## మార్గమధ్యంలోనే వెనుదిరిగిన ఎయిరిండియా విమానం

- ఇరాన్‌పై భీకర దాడులు
- ఇరాన్‌పై ఇజ్రాయెల్ మెరుపు దాడులతో ఉద్రిక్తత
- ఢిల్లీ నుంచి టెల్ అవీవ్ బయల్దేరి ఎయిర్ ఇండియా విమానం వెనక్కి మళ్లింపు
- టెహ్రాన్‌లో పలుచోట్ల భారీ పేలుళ్లు.. దట్టమైన పొగలు
- మధ్యప్రాచ్యంలో గగనతలం మూసివేత.. దారి మళ్లిన విమానాలు
- ఇజ్రాయెల్‌లో స్కూళ్లు బంద్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

## సర్వైకల్ క్యాన్సర్‌పై సమరం

- దేశవ్యాప్త హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన ప్రధాని మోదీ
- 14 ఏళ్ళ పైబడిన బాలికల కోసం దేశవ్యాప్త హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం
- రాజస్థాన్‌లో పలు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన
- 21,800 మందికి పైగా కొత్త ఉద్యోగులకు నియామక పత్రాల పంపిణీ



ఢిల్లీ :

సర్వైకల్ క్యాన్సర్‌పై ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్త పోరాటానికి శ్రీకారం చుట్టారు. మహిళల్లో క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటైన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నిర్మూలించే లక్ష్యంతో 14 ఏళ్లు పైబడిన బాలికల కోసం రూపొందించిన హెచ్‌పీవీ (హ్యూమ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని సమక్షంలో పలువురు పాఠశాల విద్యార్థినులకు టీకాలు వేశారు. అనంతరం మోదీ వారితో ముచ్చటించారు. ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది మంది బాలికలకు భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పు నుంచి రక్షణ లభిస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. నివారణ ఆరోగ్య సంరక్షణకు తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొంది.రాజస్థాన్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. కిషన్‌గఢ్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, గవర్నర్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో జైపూర్-బండికుయ్ ఎక్స్‌ప్రెస్‌వే, అమృత్‌సర్-జామ్‌నగర్ ఎకనామిక్ కారిడార్‌లోని ఓ భాగాన్ని ఆయన - మిగతా 2 లో


2 లో

## మక్కా బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు పరిహారం అందజేత

- గత ఏడాది నవంబర్‌లో మృతి చెందిన 44 మంది
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందజేత
- గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున అందజేత

### రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్ఠానం
## మీద విశ్వాసం ఉంది



- రాజ్యసభ సీటుపై వి హనుమంతరావు
- తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలు
- తన పనితీరు చూసి రేవంత్ రెడ్డి తప్పకుండా అవకాశం ఇవ్వాలన్న వీహెచ్
- పార్టీలో పనిచేసే వారికి పదవులు దక్కుతాయని రేవంత్ రెడ్డి అన్నారన్న వీహెచ్
- మొదటి నుంచి పార్టీ కోసం పని చేస్తున్నానని వెల్లడి

హైదరాబాద్ :

తనకు రాజ్యసభ అవకాశం కల్పించే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ అధిష్ఠానం మీద పూర్తి విశ్వాసం ఉందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి హనుమంతరావు అన్నారు. తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానుండగా, వాటి - మిగతా 2 లో

### విజన్ 2047 లక్ష్యంతో
## ప్రభుత్వం ముందుకు

- తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టు కాదు రాష్ట్ర, దేశ నిర్మాణం
- మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్న మంత్రి
- రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు వెల్లడి
- విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్న మంత్రి



హైదరాబాద్ :

నిర్మాణ రంగం అంటే కేవలం కాంట్రాక్టు కాదని, అది రాష్ట్ర, దేశ నిర్మాణమని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మేనేజింగ్ కమిటీ అండ్ జనరల్ కౌన్సిల్ మీటింగ్-2025-26 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.రోడ్లు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేగవంతమైన - మిగతా 2 లో

# సంపాదకీయం

## 'మేధా' శిఖరాలపై భారత్

ఐటీ రంగంలో భారతీయ ప్రతిభ సాధిస్తోన్న పురోగతి అద్భుతమైనది. భారత్‌కు ఉన్న 'విశ్వగురు' అన్న ప్రఖ్యాతిని అది సార్ధకం చేస్తోంది. ఆ సాంకేతికత అధునాతన వికాసంలో యువ భారతీయుల విజయాల ఆలంబనతో దేశ ప్రతిష్ఠను మరింతగా ఇనుమడింపచేసేందుకు భారతీయ దౌత్యవేత్తలు అపూర్వ కృషి చేస్తున్నారు. నవ నవీన సాంకేతికత కృత్రిమ మేధ (ఏఐ) బహుముఖీన ప్రభావంపై ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన అయిదు రోజుల అంతర్జాతీయ సదస్సు ఆ కృషిలో భాగమే. అమెరికా, యూరోపియన్ దేశాలను ఎంతగా ఆకర్షించిందో, అరబ్ దేశాలను, లాటిన్ అమెరికాను, ఆఫ్రికా దేశాలనూ అంతగా ఆకర్షించిన విశిష్ట సదస్సు అది. కొన్ని కారణాలతో మనతో ఎడమొహం పెడమొహంగా ఉంటున్న కెనడాతో పాటు, ఐటీ, ఏఐలలో చాలా ముందంజలో ఉన్న దేశాలు కూడా భారత్ ఆహ్వానాన్ని మన్నించి న్యూఢిల్లీ సదస్సులో పాల్గొన్నాయి. అధునాతన సాంకేతికతల అభివృద్ధిలో భారత సామర్థ్యంపై ప్రపంచ దేశాలకు పరిపూర్ణ విశ్వాసం ఉన్నదనడానికి 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్2026' ఒక తిరుగులేని తార్కాణం. ఇటువంటి సదస్సులలో గల్ఫ్ దేశాల రాచకుటుంబీకులు పాల్గొనడం చాలా అరుదు. గల్ఫ్‌లో అత్యధిక డేటా సెంటర్లు నిర్వహిస్తూ, వాటి సామర్థ్యాన్ని మరింతగా పెంపొందించడానికి ప్రయత్నిస్తోన్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పక్షాన అబుదాబి యువరాజు షేక్ ఖాలీద్ ఈ న్యూఢిల్లీ సదస్సులో పాల్గొన్నారు. సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ యూఏఈ యువరాజుకు స్వాగతం పలుకగా, ప్రధాని మోదీ ఆయన గౌరవార్థం విందు ఇచ్చారు. సౌదీ అరేబియా ఉన్నతాధికార వర్గాలు కూడా ఈ సదస్సులో పాల్గొన్నాయి. ఈ ఏఐ సదస్సును విజయవంతం చేసేందుకు భారత విదేశాంగ శాఖ అధికారులు రేయింబవళ్ళు కష్టపడ్డారు. కొన్ని విషయాలకు సంబంధించి, ఆహ్వానితులు అడిగిన సమాచారం ఇవ్వడానికి నిజాయితీగా శ్రమించారు. ఆ సందర్భంలో తెలుగు రాష్ట్రాల అధికార వర్గాలను కూడా భారత దౌత్యవేత్తలు సంప్రదించిన విషయం కొందరికి మాత్రమే తెలుసు. అగ్ర రాజ్యాలు, యూరోపియన్ యూనియన్, ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంకులతో పాటు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ మొదలైన టెక్ దిగ్గజాలు పాల్గొన్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌తో భారత్ యశోచంద్రికలు మరింతగా విరాజిల్లాయి. బ్రిటన్, దక్షిణ కొరియా, ఫ్రాన్స్‌లు మాత్రమే ఇప్పటివరకు అంతర్జాతీయ ఏఐ సదస్సులు నిర్వహించాయి. ఆ మూడు దేశాల్లో సదస్సుల కంటే న్యూఢిల్లీ సదస్సే బాగా విజయవంతమయింది. రానున్న కాలంలో కృత్రిమ మేధస్సు రంగానికి దిశానిర్దేశం చేసే స్థాయిలో ఈ సదస్సు జరిగిందనడంలో అతిశయోక్తి లేదు. పారిస్ సదస్సులో అనేక అంశాలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో అమెరికా, బ్రిటన్‌లు పారిస్ డిక్లరేషన్‌లో భాగస్వాములు అయ్యేందుకు నిరాకరించాయి. అయితే న్యూఢిల్లీ డిక్లరేషన్‌పై ఎటువంటి అభ్యంతరాలు లేకుండా ఆ రెండు దేశాలు సైతం సంతకం చేశాయి. సదస్సులో భాగంగా జరిగిన 500 గోష్ఠులలో అమెరికా, ఫ్రాన్స్, చైనా, బ్రిటన్ సహా 88 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కీలక భూమిక వహించనున్న కృత్రిమ మేధస్సు రంగం కేవలం కొందరి చేతులలో కేంద్రీకృతం కాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని, తప్పుడు సమాచార వ్యాప్తి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని న్యూఢిల్లీ డిక్లరేషన్ కోరింది. ఈ నవీన సాంకేతికతను ప్రపంచ దేశాల ఆర్థికాభివృద్ధికి ఒక చోదక శక్తిగా మార్చాలని భారత్ పిలుపునిచ్చింది. తద్వారా భారత్ తన నాయకత్వపు దార్శనికతను స్ఫూర్తిదాయకంగా వెల్లడించింది. బహు భాషలు విలసిల్లుతోన్న భారత్‌లో ప్రతి భారతీయుడూ ఏఐని తన మాతృభాషలో వినియోగించుకునేందుకు వీలుగా 'సర్వం' పేర ఆవిష్కృతమైన భారతీయ భాషల విధానం (ఎల్.ఎల్.ఎం, ఎస్.ఎల్.ఎం) ప్రపంచానికి ఒక దిక్సూచిగా నిలిచింది. 'కృత్రిమ మేధస్సు రూపకల్పన, అభివృద్ధి భారత్‌లో జరిగినా వాటి ఫలాలు, ప్రయోజనాలు సమస్త దేశాలకు చెందుతాయని' ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఆయన గంభీరవాణి ఇంట కంటే బయటే ఎక్కువగా ప్రతిధ్వనించింది. కనుకనే దేశంలోకి భారీ పెట్టుబడులు వెల్లువెత్తాయి అనేది ఇక్కడ గమనార్హం. కృత్రిమ మేధస్సు పనితీరు, దాని విధి విధానాలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా బాలారిష్టాల దశలో ఉన్నాయి. ఇందుకు భారత్ మినహాయింపు కాదు. కృత్రిమ మేధస్సు, డేటా సెంటర్లకు అవసరమైన నీటి లభ్యత, స్థల సేకరణ, ఇతర మౌలిక ఆవశ్యకతలపై ఆశాజనక చర్చ జరగలేదు. అదే విధంగా ఏఐతో కొత్త ఉద్యోగాల సృష్టి, ఉన్న ఉద్యోగాలకు ముప్పు వాటిల్లే అవకాశాలను కూడా సదస్సు విస్మరించింది. కృత్రిమ మేధస్సును ప్రోత్సహించడంలో భాగంగా పలు ప్రైవేటు సంస్థలు కూడా న్యూఢిల్లీ సదస్సులో పాల్గొన్నాయి. వాటిలో ఒక ప్రైవేట్ విశ్వవిద్యాలయం కూడా ఉన్నది. చైనాలో రూపొందిన ఒక మర కుక్కను తమ స్వంత ఆవిష్కరణగా ఆ ప్రైవేట్ విశ్వవిద్యాలయం ప్రకటించుకుని అభాసుపాలైంది. సదరు ప్రైవేటు విశ్వవిద్యాలయ మహిళా ప్రతినిధి తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు చేసిన వాదనలతో అసలు వంచన రచ్చకెక్కింది. ఇది ముమ్మాటికీ దగా అనడంలో సందేహమేమీ లేదు. విషయం తెలిసిన వెంటనే అధికారులు ఆ మరకుక్కను ప్రాంగణం నుంచి తొలగించి తమ బాధ్యతను నిర్వర్తించారు, అయితే అప్పటికే దానిపై ఎంతో రభస జరిగిపోయింది. ప్రాంగణం వద్ద కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన భారత్ పేరు ప్రతిష్ఠలకు మచ్చగా మిగిలిపోయింది. ఏదేమైనా, అంతర్జాతీయంగా భారత్ కీర్తిని ఇనుమడింపజేసిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్2026'ను దేశీయంగా రచ్చకీడ్చడం జాతి ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందుతున్న విదేశాంగ విధానానికి విఘాతం కలిగించడమే.

# కాకినాడ జిల్లాలో భారీ పేలుడు

**మొదటిపేజీ తరువాయి –** పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ మధ్యాహ్నం తర్వాత బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనం సంభవించింది. దాదాపు గంటకుపైగా పేలుళ్లు కొనసాగినట్లు స్థానికులు చెబుతున్నారు.

కాకినాడ జిల్లాలో భారీ పేలుడు – 21కి చేరిన మృతుల సంఖ్య

పేలుళ్లు సంభవించినప్పుడు భూకంపం వచ్చినంతగా శబ్ధం విన్నట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుళ్ల కారణంగా చుట్టుపక్కల గ్రామాలు భయాందోళనకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగ అలుముకుంది. స్థానికులు పేలుడు సంభవించిన ప్రాంతానికి చేరుకునే సరికి చాలామంది అగ్నికి ఆహుతయ్యారు. శరీర భాగాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి.

**ఘటనా స్థలం వద్ద బీతావహంగా పరిస్థితి :** పేలుళ్ల ఘటనలో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. పొలాల మధ్య బాణసంచా తయారీ కేంద్రం ఉండటంతో అక్కడికి ఫైర్ ఇంజిన్, అంబులెన్స్ వెళ్లే మార్గం కూడా లేదు. వరిపొలాలు బురదమయంగా ఉండటం వల్ల వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉంది. ఫలితంగా చాలా సేపటి వరకు పేలుళ్లు కొనసాగాయి. ఘటనా స్థలం వద్ద పరిస్థితి బీతావహంగా ఉంది. మంటల్లో కాలిపోయి తీవ్రంగా గాయపడ్డ బాధితులను అతికష్టం మీద స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పేలుడుతో జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎస్పీ బిందుమాధవ్ ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం కాకినాడ జీజీహెచ్‌లో ఆరుగురు వ్యక్తులు చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో వేట్లపాలెం వాసి కప్పా వెంకటలక్ష్మి, పెద్దాపురం వాసి మోర్తా శ్రీను, సామర్లకోటకు చెందిన కె.శ్రీను, చిటికెల లక్ష్మి ఉన్నారు.

**మృతులు వీళ్లే :** మృతుల్లో ఇప్పటి వరకు 11 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించారు. మృతులు అడబాల శ్రీను, కడింపల్లి కృపమ్మ, కడింపల్లి ధనరాజు, సాధనాల సత్యవేణి, వట్లూరి రవి, మందపల్లి చిన్ని, నిమ్మద కరుణ, గంపల మంగ, గొడతా మహేశ్, గొడతా రాము, గొడతా నాని ఉన్నారు. ఇంకా కొద్ది మంది మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. గతంలోనూ ఇదే గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. అప్పుడు కూడా కొందరు చనిపోయారు. గతేడాది అక్టోబరు 8న మండపేట మండలం రాయవరంలోనూ పేలుడు సంభవించింది. అక్కడికక్కడే ఆరుగురు చనిపోయారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరికొందరు చనిపోయారు. ఎన్ని ఘటనలు జరుగుతున్నా జాగ్రత్తలు పాటించడం లేదు. కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదు. నిపుణులైన కార్మికులను నియమించుకోవడం లేదు. ఇదే సమయంలో సరైన పర్యవేక్షణ కూడా లేకపోవడం వల్ల వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి :**

కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై విచారం వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడిన సీఎం బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నానని బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో చంద్రబాబు ట్వీట్ చేశారు. తక్షణం సహాయ చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం ఆదేశించారు. ఘటనాస్థలానికి వెళ్లాలని హోంమంత్రి అనితకు ఆదేశించారు. సీఎం సూచనలో హుటాహుటిన ఘటనాస్థలానికి హోంమంత్రి వంగలపూడి అనిత బయలుదేరారు. ప్రస్తుతం విజయనగరం జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబు ఉన్నారు. ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు. పేలుడు ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు చంద్రబాబు తెలిపారు. బాధితులకుఅవసరమైన తక్షణ సాయం అందించాలని, ఘటనాస్థలంలో అధికారులు సహాయ చర్యలు పర్యవేక్షిస్తున్నారని అన్నారు.

**పలువురు దిగ్భ్రాంతి:** కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై మంత్రులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన ఎంతో బాధ కలిగించిందని మంత్రుల అచ్చెన్నాయుడు, గొట్టిపాటి, నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు మంత్రులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు తక్షణ వైద్య సహాయక చర్యలు చేపట్టాలని వైద్య శాఖ సెక్రటరీ, ఐవీజు , ఐ.వీ.ఎ.నా.లను మంత్రి సత్య కుమార్ ఆదేశించారు. సూపర్ స్పెషాలిటీ వైద్యులు, ఇతర సిబ్బందిని ఘటనాస్థలికి వెంటనే పంపాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా పని చేయాలని మంత్రి సుభాష్ సూచించారు. మంటల్లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలను మరింత కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పేలుడుకు గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రులు స్పష్టం చేశారు.

**మరో 9 మంది పరిస్థితి విషమం :**

అయితే పరిశ్రమకు ఈ ఏడాది మార్చి 31 వరకు లైసెన్స్ ఉందని స్థానిక ఆర్‌డీవో తెలిపారు. ప్రస్తుతం బాణసంచా పరిశ్రమ యజమాని పరారీలో ఉన్నారని ఆర్‌డీవో వెల్లడించారు. అలాగే ఆస్పత్రుల్లో ఉన్న 9 మంది పరిస్థితి విషమంగా ఉందన్నారు. కాకినాడ జీజీహెచ్‌లో ఉన్న మోర్తా శ్రీను, సత్యవేణి పరిస్థితి విషమంగా ఉంది. అలాగే కె.శ్రీను, చిటికెల లక్ష్మి, డి.రాజులోవరాజు కాకినాడలో చికిత్స పొందుతున్నారు. అడబాల వీరబాబు పరిశ్రమలో గతంలోనూ పేలుడు జరిగిందని స్థానికులు చెబుతున్నారు.

# బాణసంచా పేలుడు ఘటనాస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

**మొదటిపేజీ తరువాయి –** ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై విచారం వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడిన సీఎం బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నానని బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. విజయనగరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రికి ప్రమాద ఘటనను అధికారులు తెలిపారు. విజయనగరం నుంచే ఉన్నతాధికారులతో సీఎం మాట్లాడారు. ప్రమాదానికి కారణాలు ప్రస్తుతం అక్కడ అందుతున్న సహాయక చర్యలపై సీఎం ఆరా తీశారు. ఈ ప్రమాదం సూర్య ఫైర్ వర్క్స్‌లో జరిగిందని అధికారులు తెలిపారు. పెద్ద సంఖ్యలో బాణసంచా తయారీదారులు ప్రాణాలు కోల్పోవడంపై విచారం వ్యక్తం చేశారు. మంత్రులను, ఉన్నతాధికారులను ఘటనా స్థలానికి వెళ్లాలని సీఎం సూచించారు.

**తీవ్ర దిగ్భ్రాంతికి గురైన ఉపముఖ్యమంత్రి :** కాకినాడ జిల్లా వేట్లపాలెం గ్రామంలోని బాణాసంచా పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంలో పలువురు మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి కందుల దుర్గేష్, మంత్రి లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబాలకి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేశారన్నారు. బాణాసంచా తయారీ పరిశ్రమ నుంచి ఇంకా పేలుళ్లు వస్తున్నాయని అధికారులు తెలిపారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులకు పవన్ ఆదేశించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ లను ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షణ చేపట్టి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాలని దిశానిర్దేశం చేయలని పవన్ సూచించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గం పెరవలి నుండి హుటాహుటిన కాకినాడ వేట్లపాలెం బయల్దేరి వెళ్లారు.

**మృతుల కుటుంబాలకు లోకేశ్ భరోసా :**

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పలువురు మృత్యువాత పడటం మాటలకు అందని విషాదం అన్నారు. మృతులకు నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో పేలుడు ఘటనలో కార్మికులు మృతి పట్ల హోం మంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నుంచి హుటాహుటిన వేట్లపాలెంలో పేలుడు ఘటన స్థలానికి హోం మంత్రి బయలుదేరారు. కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడి వివరాలను హోంమంత్రి ఆరా తీస్తున్నారు.

**ఘటనపై మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి :**

కాకినాడ జిల్లా వెట్లపాలెంలో బాణా సంచా పేలుడు ఘటనపై మంత్రులు అచ్చెన్నాయుడు, సుభాష్, సత్యకుమార్, నారాయణలు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. తక్షణ వైద్య సహాయక చర్యలు చేపట్టాలని వైద్య శాఖ సెక్రటరీ, డిఎంఈ, డిఎంహెచ్ఓ లకు సత్య కుమార్ ఆదేశించారు. సూపర్ స్పెషాలిటీ వైద్యులు, ఇతర సిబ్బందిని సంఘటన స్థలానికి వెంటనే పంపాలని తెలిపారు. అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు తక్షణ సాయం అందించేలా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

# ఇరాన్ పై ఇజ్రాయెల్ మెరుపు దాడులు

**మొదటిపేజీ తరువాయి –** ఉన్నామని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది.

**ప్రధాన సూచనలు..**

ఇజ్రాయెల్ అధికారులు, 'హోమ్ ఫ్రంట్ కమాండ్' జారీ చేసే భద్రతా సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తప్పనిసరిగా పాటించాలి. నివాస ప్రాంతాల్లో లేదా కార్యాలయాల వద్ద ఉన్న రక్షణ కేంద్రాలు, సురక్షిత గదుల గురించి ముందే తెలుసుకోవాలి. అత్యవసర సమయంలో వెంటనే అక్కడికి చేరుకునేందుకు సిద్ధంగా ఉండాలి. ఇజ్రాయెల్ దేశం లోపల అత్యవసరం కాని ప్రయాణాలను ప్రస్తుతానికి పూర్తిగా వాయిదా వేసుకోవాలి. స్థానిక వార్తలు, అధికారిక ప్రకటనలు, అత్యవసర హెచ్చరికలను నిరంతరం గమనిస్తూ ఉండాలి.

**టెహ్రాన్ లో భీకర దాడులు..**

అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ సైన్యం టెహ్రాన్ లోని పలు కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ కార్యాలయానికి సమీపంలోనే దాడులు జరిపినట్లు తెలుస్తోంది. అయితే, ఆ సమయంలో ఖమేనీ టెహ్రాన్ లో లేరని, అధికారులు ఆయనను సురక్షిత ప్రాంతానికి తరలించారని అంతర్జాతీయ మీడియా సంస్థ రాయిటర్స్ పేర్కొంది.

# మార్గమధ్యంలోనే వెనుదిరిగిన ఎయిరిండియా విమానం



**మొదటిపేజీ తరువాయి –** ఇరాన్‌పై ఇజ్రాయెల్ 'ప్రివెంటివ్' దాడులు (ముందస్తు దాడులు) చేయడంతో మధ్యప్రాచ్యంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో పలు దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి. దీంతో శనివారం ఢిల్లీ నుంచి ఇజ్రాయెల్ నగరమైన టెల్ అవీవ్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం మార్గం మధ్యంలోనే వెనక్కి తిరిగి వచ్చేసింది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా విమానాన్ని తిరిగి ఢిల్లీకే రప్పించినట్లు అధికారులు తెలిపారు. ఇరాన్‌పై దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి అధికారికంగా ధృవీకరించారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని యూనివర్సిటీ స్ట్రీట్, జోమ్హౌరీ జిల్లాల్లో క్షిపణి దాడులు జరిగినట్లు, అక్కడ భారీ పేలుళ్లు వినిపించినట్లు స్థానిక మీడియా పేర్కొంది. కీలక ప్రభుత్వ భవనాలు ఉన్న పాశ్చర్ స్ట్రీట్ సమీపంలో దట్టమైన పొగలు అలుముకున్న దృశ్యాలు కనిపించాయి. అయితే ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా పూర్తిగా తెలియరాలేదు. మరోవైపు, తాము పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని, ప్రయాణికుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. యుద్ధ వాతావరణం కారణంగా ఆ ప్రాంతంలో గగనతలాన్ని పాక్షికంగా మూసివేయడంతో పలు అంతర్జాతీయ విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. కజకిస్థాన్ నుంచి దుబాయ్ వెళ్లాల్సిన విమానాన్ని బాకుకు మళ్లించగా, షార్జా-మాస్కో విమానాన్ని పాకిస్థాన్ గగనతలం మీదుగా దారి మళ్లించారు. చికాగో నుంచి ఢిల్లీ వస్తున్న ఎయిర్ ఇండియా విమానం సిరియా మీదుగా ప్రయాణించింది. దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ వ్యాప్తంగా ఎయిర్ రైడ్ సైరన్లు మోగించారు. ముందు జాగ్రత్త చర్యగా దేశవ్యాప్తంగా పాఠశాలలను మూసివేశారు. ప్రజలను ఇళ్ల నుంచే పని చేయాలని (ఔశీఠఱ టఱశీఎ ష్ట్రశీఎవ), బహిరంగ ప్రదేశాల్లో గుమికూడవద్దని ఇజ్రాయెల్ ప్రభుత్వం ఆదేశించింది. జెనీవాలో అమెరికా, ఇరాన్ అధికారుల మధ్య చర్చలు జరుగుతున్న కీలక సమయంలో ఈ దాడులు జరగడం గమనార్హం.

# సర్వైకల్ క్యాన్సర్‌పై సమరం

**మొదటిపేజీ తరువాయి –** ప్రారంభించారు. అలాగే జోధ్‌పూర్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు నిర్మించనున్న నాలుగు లేన్ల ఎలివేటెడ్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. వీటితో పాటు 'ప్రతి ఇంటికి నీరు' పథకంలో భాగంగా తాగునీటి ప్రాజెక్టులకు, పునరుత్పాదక ఇంధన రంగంలో భాగంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ, గ్రిడ్ సబ్-స్టేషన్లకు కూడా ఆయన శంకుస్థాపనలు చేశారు. రాష్ట్రంలో 'రోజ్‌గార్ ఉత్సవ్' కింద కొత్తగా ఎంపికైన 21,800 మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. మహిళల ఆరోగ్యం, మౌలిక సదుపాయాల విస్తరణ, ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రధాని రాజస్థాన్ పర్యటన సాగింది.

# విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు



**మొదటిపేజీ తరువాయి –** అభివృద్ధి లక్ష్యంగా విజన్ 2047 లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. అభివృద్ధికి నిర్మాణ రంగం కీలకమని అన్నారు. ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బిల్డర్లకు మంత్రి సూచించారు. ప్రభుత్వాలు ప్రణాళికలు వేస్తాయి, బడ్జెట్ కేటాయిస్తాయి, ప్రాజెక్టులను ప్రకటిస్తాయని కానీ ఆ ప్రణాళికలకు ప్రాణం పోసేది మాత్రం బిల్డర్లేనని అన్నారు. బిల్డర్లు వేసే రోడ్లు ప్రజల ప్రయాణాన్ని సులభం చేస్తాయని, వంతెనలు దూరాన్ని తగ్గిస్తాయని అన్నారు. బిల్డర్లు కట్టే భవనాలు సేవలకు నిలయాలు అవుతాయని అన్నారు. అందుకే నిర్మాణ రంగం అంటే తన వరకు కేవలం కాంట్రాక్టు కాదని, దేశ, రాష్ట్ర నిర్మాణమని వ్యాఖ్యానించారు. అభివృద్ధికి పునాది మౌలిక వసతులేనని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రోడ్లు బాగుంటేనే పెట్టుబడులు వస్తాయని, కనెక్టివిటీ బాగుంటేనే పరిశ్రమలు వస్తాయని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన పనులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రత్యేకంగా రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణ భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అన్నారు. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ చుట్టూ ట్రాఫిక్ భారాన్ని తగ్గించడమే కాదని, చుట్టుపక్కల జిల్లాల్లో అభివృద్ధికి మార్గాలు వేస్తుందని అన్నారు. ఇది ఆర్థిక కారిడార్లకు దారి తీస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

# మక్కా బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు పరిహారం అందజేత



**మొదటిపేజీ తరువాయి –** గత సంవత్సరం నవంబర్‌లో మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. ఈ బస్సు ప్రమాదంలో గాయపడినవారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందించారు. గత సంవత్సరం నవంబర్ 17న మక్కా యాత్రలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళుతున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ప్రమాదం జరిగింది.

# రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్ఠానం మీద విశ్వాసం ఉంది



**మొదటిపేజీ తరువాయి –** కోసం పలువురు రేసులో ఉన్నారు. ఈ నేపథ్యంలో వీహెచ్ కూడా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, పార్టీలో తన పనితీరును చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అవకాశం ఇవ్వాలని కోరారు. పార్టీలో పని చేసిన వారికే పదవులు దక్కుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల వికారాబాద్‌లో జరిగిన డీసీసీ శిక్షణ తరగతుల్లో చెప్పారని గుర్తుచేశారు. ఈరోజు వరకు పార్టీ కోసం పనిచేస్తూనే ఉన్నానని, అందుకే రాజ్యసభ అవకాశం ఇవ్వాలని కోరుతున్నానని అన్నారు. పార్టీ కోసం తన పోరాట సామర్థ్యాలను చూసి అవకాశం ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అందరికంటే ఎక్కువగా తనమీద కేసులు నమోదయ్యాయని అన్నారు. అయినప్పటికీ తాను భయపడటం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఒక సిపాయిగా, గాంధీ కుటుంబానికి విధేయుడిగా పనిచేస్తున్నానని అన్నారు. తనకు రాజ్యసభ అవకాశంపై పలువురు కార్యకర్తలు ఫోన్లు చేస్తున్నారని తెలిపారు. తనకు ఫోన్లు చేసే వారికి ఒక విషయం చెప్పదలుచు కున్నానని, మన పని మనం చేసుకుంటూ వెళదామని అన్నారు. మిగిలినది అధిష్ఠానానికి వదిలివేద్దామని వ్యాఖ్యానించారు. జీవితంలో ఎవరికీ అన్యాయం చేయని తనకు న్యాయం జరుగుతుందని అన్నారు. తనకు రెండుసార్లు అన్యాయం జరిగినా పార్టీ జెండా మోస్తూనే ఉన్నానని తెలిపారు. తనకు అవకాశం ఇవ్వాలని మల్లికార్జున ఖర్గేను కలిసినట్లు తెలిపారు. అవకాశం ఇవ్వాలని సోనియా గాంధీకి కూడా లేఖ రాసినట్లు తెలిపారు. గడిచిన పదేళ్లలో తనకు ఎలాంటి పదవి లేదని అన్నారు. ఈసారి ఈ బీసీ బిడ్డకు అవకాశం ఇవ్వాలని కోరారు. తనకు జాతీయ రాజకీయాల్లో చాలా పరిచయాలు ఉన్నాయని తెలిపారు. తాను ఢిల్లీలో ఉంటే మిగతా పార్టీలు, రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని రాహుల్ గాంధీని ప్రధానిని చేయడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు.

## నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి.ఎన్. టి. ఆర్ భరోసా పింఛన్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

నింద్ర మండలం కైపాకం నందు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ స్థానిక కూటమి నాయకులతో కలిసి పింఛన్లు పంపిణీ చేసారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశం లో ఏ రాష్ట్రం లో ఇవ్వనివిధంగా కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ నందు మాత్రమే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చెప్పిన మాట ప్రకారం వృద్దులు, వితంతువులకు ప్రతీ నెల రు. 4000,దివ్యాంగులకు రు. 6000 నుండి రు. 10000/- వరకు, మంచానికి పరిమితం అయినవాళ్లకు రు. 15000 ల చొప్పున ఇచ్చి ఆదుకుంటున్నారని తెలిపారు.ప్రతీ నెల ఒకటో తేదీన పెన్షన్ ల పంపిణీ జరుగుతుందని, ఒకవేళ ఒకటో తారీఖు ఆదివారం వస్తే ముందురోజే పెన్షన్ ల పంపిణీ చేసి అవ్వ, తాత ల ముఖాల్లో ఆనందం తెస్తున్నామని పేర్కొన్నారు.

## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



యాడికి ఫిబ్రవరి 28 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ: తెలుగు దినపత్రిక; శాస్త్రవేత్త సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకుని శనివారం స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయులు సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ నమూనా లను ప్రదర్శించారు. కార్యక్రమంలో స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ మేనేజ్ మెంట్ నాగేంద్ర, ఇలాహి, రంగ,పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు...



## ఘనంగా నిర్వహించుకున్న టైలర్స్ దినోత్సవాం



నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి.: ఓం శక్తి గుడి నుంచి టవర్ క్లాక్ సెంటర్ కాడికి ర్యాలీ నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టి కేకు కట్ చేయడం అనంతరం జనరల్ బాడీ సమావేశం జరిగింది అనంతరం టైలర్స్ అసోసియేషన్ ఆఫీసు నందు జనరల్ బాడీ సమావేశం ఆ యూనియన్ అధ్యక్షులు ఉమాపతి మరియు జనరల్ సెక్రెటరీ వీరయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ గతంలో టైలర్స్ చేతి పని ఉండి ఇబ్బంది లేకుండా కుటుంబ పోషణ భారం లేకుండా జీవించి ఉండేవారు కానీ ఈరోజు మారుతున్న పరిస్థితుల దృష్ట్యా గార్మెంట్స్ రెడీమేడ్ బట్టలు వచ్చిన తర్వాత ట్రైలర్లు యొక్క జీవితాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడింది ఈ రోజు పూర్తిగా వస్త్ర పరిశ్రమలో తయారు వస్త్రం తయారు చేసిన తర్వాత దాన్ని బట్టలుగా మనిషి యొక్క ఆకారానికి సరిపోయే విధంగా కటింగ్ చేసి బట్టలను కుట్టి బాధ్యత ట్రైలర్ చేస్తున్నారు ఈరోజు ఈ రెడీమేడ్ బట్టలు మిషనరీ యంత్రాలు టైలర్ రంగంలో వచ్చిన తర్వాత ట్రైలర్లకు పని తగ్గింది కుటుంబ పోషణ భారంగా మారుతున్నది ఆ.లాంటి పరిస్థితుల్లో ట్రైలర్లు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. టైలర్లకు సంవత్సరంలో 6 నెలలు కూడా పని లేని పరిస్థితిలో ఈరోజు వాళ్ళ కుటుంబ పోషణ భారంగా ఉంది పిల్లలు చదువులు అన్నీ కూడా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి టైలర్ ని ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది చేనేత రంగంలో పనిచేయు కార్మికులకు గుర్తింపు కార్డుల ద్వారా 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తున్నారు. అదే రంగంలో పనిచేస్తున్న టైలర్లు కూడా పెన్షన్ ఇప్పించాలని అదేవిధంగా విద్యుత్తులో కూడా షాపులకు సబ్సిడీ కల్పించాలని వడ్డీ లేని రుణాలతో వారికి లోన్లు ఇచ్చే ఆదుకోవాలని ట్రైలర్లకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ట్రైలర్ యూనియన్ అధ్యక్షులు ఉమాపతి అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య టైలర్స్ యూనియన్ కార్యదర్శి వీరయ్య నాయకులు కృష్ణయ్య రాజేంద్ర నాగూర్ అనురాధ కార్యవర్గ సభ్యులు గణేషు ఆతిం భాయ్ ముని రత్నం పాల్గొన్న టైలర్స్




## పోతురాజుల విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో బాలలయానికి తీసుకెళ్తున్న భక్తులు.




నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి నగిరి. పట్టణంలోని తలారి వీధిలో ఏశతాబ్ద కాలానికి పైగా చరిత్ర కలిగిన ఆలయము ఆధునీకరణ పనులు నిగురువారము శ్రీకారం చుట్టారు ఆలయం ఉన్న ప్రాంతంలో పలుమార్లు రోడ్డు ఆలయము మలుపు ప్రాంతంలో ఉన్నందువల్ల వర్షం పడే సమయంలో నీటితోపాటు కాలువల్లో ప్రవహించే మురికి నీరు కూడా గర్భాలయం లోపలికి చేరుతుంది ఆలయాన్ని ఆధునికరించి మూలవిరాట్ ను ఎత్తులో ఉంచాలని స్థానికుల్లో కలిగి ప్రాంతంలో వారందరూఒకటి సమావేశము అయ్యేలా సమావేశపరిచి ఏకాభిప్రాయానికి వచ్చి పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ప్రధాన గర్భగుడిలో ఉన్న పోతురాజు విగ్రహాన్ని సంప్రదాయాలు విధివిధానంగా బాల లయానికి మార్చారు వేదమంత్రాలు తో అర్చకులు ప్రత్యేక పూజ చేసి భక్తిశ్రద్ధలతో విగ్రహాన్ని ఊరేగింపు తీసుకెళ్లి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బాలలయంలో భద్రపరచడం ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు కమిటీ సభ్యులు మహిళలు యువకులు భారీగా హాజరయ్యారు.



## నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి. విజయపురం మండలంలో పాతర్కడ్ గ్రామంలో జరిగిన గ్రామసభలో మాట్లాడుతున్న విజయపురం గారు




పతార్కడు గ్రామంలో ఉన్న 50 ఎకరాల భూమిని పాతర్కాడు పంచాయతీలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీలకు పెంచాలి..సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గం కార్యదర్శి కోదండయ్య ఈరోజు పతర్కడు ఏ ఏ డబ్ల్యు గ్రామంలో గ్రామ సభ జరిగింది ఈ గ్రామ సభలో విజయపురం మండలం ఎమ్మార్వో గారు మండల సర్వేర్ శేఖర్ గారు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు రమేష్ రాజు ఇంటి స్థలాల పైన పాల్గొని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో గారు మాట్లాడుతూ ఇంటి స్థలాలు ఇచ్చే దానికి అర్హులైన ప్రతి ఒక్కరికి స్థలాల కేటాయిస్తామని , స్థలం కేటాయింపు జరిగిన తరువాత గ్రామస్తులు అందరూ కలిసి అక్కడ గృహ నిర్మాణాలు జరపాలని కోరారు అందుకు గ్రామస్తులు అంగీకరించడం జరిగింది. అనంతరం ఇంటి స్థలాలకు సంబంధించిన భూమిని పరిశీలించడం జరిగింది ఈ గ్రామ సభలో గ్రామస్తులం అందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా పాల్గొని మాట్లాడుతూ ఇంటి స్థలాలు ఇవ్వాలని రెవెన్యూ అధికారులు ముందుకు రావడానికి స్వాగతిస్తున్నాము. గతంలో సంవత్సరం పాటు భూములు పంచాలని పోరాటం చేయడం జరిగింది ఆ సందర్భంగా భూములు ప్రభుత్వ అధికారులు హామీ ఇవ్వడం జరిగింది కావున ఇంటి స్థలాలతోపాటు గ్రామంలోమిగులు ఉన్న 52 ఎకరాల భూమి ఉన్నందున భూమిలేని నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీలకు పంచాలని గ్రామ సభలో అందరూ కలిసి ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ భూమి మట్టి క్వారీలకు అనుమతి ఇవ్వకూడదని చదునైన భూమి కావున ఆ భూమి గ్రామస్తులకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో గారితో పాటు మండల సర్వేయర్ శేఖర్ టిడిపి పార్టీ మండల అధ్యక్షులు రమేష్ రాజు సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య గ్రామ అధ్యక్షులు బాలసుబ్రమణ్యం రాజా వెంకట్ రాజు హరి గోపి మనీ నాయకులు రాధా మౌనిక ఝాన్సీ భూలక్ష్మి మురుగమ్మ ధన వెంకట్ స్వామి మనీ పాల్గొన్న గ్రామస్తులు




# ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా మరింత బాధ్యతతో ముందుకు సాగుతాం

### ఎమ్మెల్యే ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ, ఫిబ్రవరి 28 ( అజయ్ నారగాని- నేటి శుభోదయ) :శనివారం 25వ డివిజన్ సీతారామాపురం, ఓల్డ్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ వీధి చివర కాలవ ఒడ్డున ఆదివారం కావడంతో వృద్ధులు, వికలాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గౌరవ ముఖ్యమంత్రి నారా . చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమమహేశ్వరరావు స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వృద్ధులు, వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదును అందజేశారు. వృద్ధుల ఆశీర్వాదాలు తీసుకుంటూ, వికలాంగుల సమస్యలు అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం మా కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. "సూపర్ సిక్స్" హామీలు ఇచ్చినప్పుడు ప్రతిపక్ష పార్టీలు ఎగతాళి చేశాయని, ఇవి కేవలం ఓట్ల కోసం చెప్పిన మాటలేనని విమర్శించాయని గుర్తు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ కూడా మిగలకుండా అమలు చేసి చూపిస్తున్నామని అన్నారు.రాష్ట్ర విభజన అనంతరం తొలిసారి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు పింఛన్ కేవలం రూ.200 మాత్రమే ఉండేదని, దాన్ని రూ.2000కు పెంచి పది రెట్లు పెంచామని వివరించారు. అనంతరం ఇచ్చిన మాట ప్రకారం రూ.3000 పింఛన్‌ను రూ.4000కు పెంచామని తెలిపారు. వికలాంగులకు రూ.3000 పింఛన్‌ను రూ.6000కు పెంచి దేశంలోనే ఆదర్శంగా నిలిచామని గర్వంగా పేర్కొన్నారు. 2024 ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన వెంటనే, మధ్యలో ఉన్న రెండు నెలల పెంపును కూడా కలిపి రూ.4000 పింఛన్ అమలు చేశామని, ప్రతి నెల ఒకటో తేదీ పేదలు, వృద్ధులు, వితంతువులకు పండుగ రోజుగా మారిందని, ఉదయం 6 గంటలకే ఇంటింటికి వెళ్లి తలుపు తట్టి పింఛన్లు అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వమని, భారతీయ జనతా పార్టీ , జన సేన పార్టీ , తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చే దిశగా కట్టుబడి పనిచేస్తోందన్నారు, "తల్లికి వందనం" పథకం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, అన్నా కాంటీన్లను పునఃప్రారంభించి పేదలకు భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.కేంద్రంలో నరేంద్ర మోడీ , రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సహకారంతో బాధ్యతాయుతంగా ముందుకు సాగుతోందన్నారు, అధికారం మాకు అలంకారం కాదని, అది ప్రజల పట్ల ఉన్న బాధ్యత అని స్పష్టం చేశారు, ప్రజలు ఏ నమ్మకంతో గెలిపించారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ అబ్జర్వర్ దేవతోటి నాగరాజు,బీసీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి లుక్కా సాయిరాం గౌడ్, డివిజన్ అధ్యక్షుడు మాచర్ల గోపినాథ్, మాచర్ల పావని, సుబ్బారావు, దొంగర.ఆంజనేయులు,బాడీత. సురేష్, సిరిదీప్, కళ్యాణ్,అస్లాం,కృష్ణ,గిరి, సాయి,బీజేపీ నాయకులు ప్రవీణ్ జైన్, శ్రీనివాసరావు, స్థానిక డివిజన్ నాయకులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## విజన్ లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



యాడికి ఫిబ్రవరి 28 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న సందర్భంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 వ తేదీన "నేషనల్ సైన్స్ డే" ను జరుపుకోవడం జరుగుతుందని,ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా విజన్ విద్యార్థులు తమ మేధా సంపత్తిని ఉపయోగించి విన్నూత్న ప్రయోగాలతో ఆకట్టుకున్నారు.మొదటగా ఈ కార్యక్రమంలో విజన్ కరస్పాండంట్ విశ్వనాధ్ రామన్ ఎఫెక్టు గురించి మరియు విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ అనగా కాంతి ఒక మీడియం లో ప్రయానించినపుడు అది పరీక్షే పణం చెంది తన మార్గాన్ని మార్చుకుంటూ వివిధ తీవ్రతలు కలిగిన రేఖలను ఏర్పరుస్తుంది అని,అనాడు ఆయన కనుగొన్న రామన్ ఎఫెక్టు ఎంతో మంది శాస్త్రవేత్తల పరిశోధనలో ఉపయోగపడుతోందని, మధుమేహం క్యాన్సర్ వంటి వ్యాధుల జన్యులోపాలను రామన్ ఎఫెక్టు ద్వారా తెలుసుకోవచ్చు అని అలాగే విద్యార్థులు మంచి విలువలతో కూడిన జీవన విధానం ను అలవర్చుకోవాలని ఆయన విద్యార్థులకు వివరించారు.అలాగే వెటర్నరీ డాక్టర్ సుబ్బారెడ్డి మరియు విద్యార్థుల తల్లిదండ్రుల్లో పురుషోత్తం, పామిశెట్టి రాజు , నిస్సర్,నాని మాట్లాడుతూ ఇక్కడ చేసిన ప్రాజెక్టులు చాలా బాగున్నాయని,అందులో వ్యవసాయంలో సంప్రదాయ ఆధునిక పద్ధతులు, ఎయిర్పోర్ట్,హ్యూమన్ స్కెలిటన్, గుండె, కిడ్నీ ఎనాటమీ,ఇండోర్ గేమ్స్ చాలా ఆకట్టుకున్నాయి అని విద్యార్థులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,విజన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



## మహిళలు చదువులో రాణించాలి

### ఏఎస్పీ బొడ్డు హేమంత్



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): ప్రతి ఒక మహిళ అక్షరాస్యత కలిగి ఉండాలని, అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, నిజమైన సాధికారత చెందినట్లు అవుతుందని చింతూరు ఏ ఎస్ పి బొడ్డు హేమంత్ గారు పేర్కొన్నారు.డి జి పి హరీష్ గుప్తా గారు, పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ గారు, ఏఎస్పీ బొడ్డు హేమంత్ గారి ఆదేశాల మేరకు ఈనెల 28 నుండి మార్చి 8 వరకు అంతర్జాతీయ మహిళాసాధికారితా వారోత్సవాలు సందర్భంగా చింతూరులోని పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్నారు. శనివారం ఈ సందర్భంగా ఏఎస్పీగారు పోలీస్ స్టేషన్ ఎదుట శ్రీ భాస్కరా విద్యానికేతన్ విద్యార్థులచే సైకిల్ ర్యాలీ ని జండా ఊపి ప్రారంభించారు. సెంటర్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులచే మానవహారం జరిపారు. సందర్భంగా సెంటర్లో ఏ ఎస్పీ అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు గురించి ప్రసంగించారు. ప్రతి మహిళ చదువుకున్నప్పుడే నిజమైన సాధికారత ఏర్పడుతుందన్నారు. ప్రతి గ్రామం నుండి దేశం వరకు మహిళాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది, భాస్కర విద్యానికేతన్ హై స్కూల్, ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నూప ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు,ప్యాడ్ లు పంపిణీ



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ):పోలవరం జిల్లా చింతూరు మండలం ఉన్నత ఆశ్రమ పాఠశాల తులుగొండ నందు నుప ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఎంఈఓ లక్ష్మీనారాయణ గారి చేతుల మీదుగా పరీక్ష ఫ్యాడులు మరియు పెన్నులు ఇవ్వడం జరిగింది ఎంఈఓ గారు మాట్లాడుతూ నుప ఫౌండేషన్ఏజెన్సీ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముఖ్యంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అనేకసందర్భాలలో విద్యార్థులకు ఉపయోగపడే ఎగ్జామ్ కిడ్స్ నివ్వడం జరుగుతుంది ఈ సందర్భంగా నుప ఫౌండేషన్ కి అభినందనలు తెలియజేశారుఈ కార్యక్రమంలోనూప ఫౌండేషన్ డైరెక్టర్ నుప నరేష్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవడానికి మొదటి మెట్టని తెలియజేశారు. పట్టుదల ,ఆసక్తి ,నిరంతర సాధన తో ప్రయత్నిస్తే ఎటువంటి పరీక్షలైనా చాలా సులభంగా విజయం సాధించవచ్చని ప్రోత్సహించారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎ. సుధ మరియు వ్యాయామ ఉపాధ్యాయులుకారం కన్నరావు,పాఠశాల సిబ్బంది కారం లక్ష్మి, చంద్రశేఖర్, పొద్దయ్య, కొండయ్య, శ్రీనివాసదోర, సన్యాసినాయుడు, అనసూయ, మంగమ్మ, హేమలత, సంధ్య, నాగలక్ష్మి బంధం లక్ష్మి, సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు

## మరమ్మతులు చేయించి మంచినీరు వదులుతాం

### -పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్



అవనిగడ్డ , ఫిబ్రవరి 28 ( అజయ్ నారగని - నేటి శుభోదయ ) :పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో పల్లెపాలెం, గౌడుపాలెం, వసుమాట వెళ్లే పైప్ లైన్ దారిలో భారీగా చెట్లు ఉండటం వల్ల పైప్ లైన్ డామేజ్ అవడంతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకుని వెంటనే స్పందించిన సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, పంచాయతీ ఈవో బి.అనితలు కలసి సమస్యను చూసిన వెంటనే జెసిబి రప్పించి అక్కడే ఉండి జెసిబి తో భారీ పిచ్చి చెట్లను తొలగించి గుంతను తవ్వించి డ్యామేజ్ ను గుర్తించడం జరిగిందన్నారు. పైప్ లైన్ సంబంధించి సామాన్లను విజయవాడ నుంచి తీసుకురావడం జరుగుతుందని, సాధ్యమైనంత త్వరగా ఎట్టి పరిస్థితుల్లో పైప్ లైన్ మరమ్మతులు చేయించి, వాటర్ వదిలే విధంగా ప్రయత్నం చేస్తామని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ మరియు పంచాయతీ ఈవో బి అనిత గ్రామస్తులకు తెలిపారు. గ్రామస్తులకు త్రాగునీరు ఇబ్బంది లేకుండా చూడడమే మా లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.




## ప్రజాదర్బార్ ను సద్వినియోగం చేసుకోండి..!

### -ఎమ్మెల్యే జూలకంటి




వెల్దుర్తి: ఆర్ సి ఇన్ఛార్జి ఫిబ్రవరి 28 ;నేటి శుభోదయ :మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన నిర్వహించే ప్రజాదర్బార్ ను సద్వినియోగపరుచుకోవాలని శాసన సభ్యుల వారి కార్యాలయం శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఫిర్యాదులను అర్జీల రూపంలో ఎమ్మెల్యే అందించాలని పేర్కొంది. అలానే ఉదయం 9 గంటలకు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నగదు చెక్కులను ఎమ్మెల్యే జూలకంటి చేతుల మీదగా అందజేస్తారని వెల్లడించింది.


## విశ్రాంత హెచ్ఎం నారాయణస్వామి కన్నుమూత





పులిచెర్ల, ఫిబ్రవరి 28,(నేటి శుభోదయ) :తిరుపతి, పాకాల మండలం మొగరాల పంచాయతీ తలారి వారి పల్లికి చెందిన విశ్రాంతి హెచ్ఎం నారాయణస్వామి శుక్రవారం రాత్రి స్వర్గస్తులయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వివిధ పాఠశాలల్లో నారాయణస్వామి ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా విద్యాబోధనలో రాణించి అంకితభావంతో బోధన చేసిఉత్తమ విద్యార్థుల ను తీర్చిదిద్దారు. స్వగ్రామంలో ఆదివారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విశ్రాంత హెచ్ఎం నారాయణస్వామి మృతి పట్లవివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయులు, శిష్యులు సంతాపం వ్యక్తం చేశారు.

## పేదల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

### -మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల : ఆర్.సి ఇంచార్జ్ ఫిబ్రవరి28 ;నేటి శుభోదయ :పేద ప్రజల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం స్థానిక 28వ వార్డు వినాయకుని గుట్టపై ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని, అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., గత వైసీపీ ప్రభుత్వంలో పింఛన్ పెంచుతానని నిలువున మోసం చేశారని, ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచే పెంచిన పింఛన్ పేదలకు అందజేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో ఒక ప్రశాంతమైన వాతావరణంలో సంక్షేమం పేద ప్రజలకు అందుతోందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# . సీఎం చంద్రబాబు నాయుడు పాలనలోనే ప్రజా సంక్షేమం



పులిచెర్ల, ఫిబ్రవరి 28,(నేటి శుభోదయ) :ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని టిడిపి నాయకులు ఇనయతుల్లా అన్నారు. చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం గడ్డంవారిపల్లి పంచాయతీ పరిధిలో శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను టిడిపి నాయకులు ఇ నయతుల్లా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్

**పంపిణీ కార్యక్రమం బాపట్ల 20వ వార్డు భీమవారిపాలెం నందు ఘనంగా పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు**

బాపట్ల నేటి శుభోదయఫిబ్రవరి 28 :ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సూచన మేరకు,బాపట్ల



శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు , మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశం మేరకు బాపట్ల 20వ వార్డు భీమావారి పాలెం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఉదయం 6.30 గంటల నుండి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తున్న బాపట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, 20వార్డు అధ్యక్షులు జిట్టా శ్రీనివాసరావు, వార్డు సభ్యులు కోళ్ళపూడి సీతారామాంజనేయ ప్రసాదు (బుల్లిబాబు), కావటి బాజీ సత్యేంద్ర, బొమ్మిశెట్టి శివరామకృష్ణ, గరిగంటి సుబ్రహ్మణ్యం, గుగ్గిళం లక్ష్మీనారాయణ,కొట్టే శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు నాళం వేణుగోపాల్ మరియు సచివాలయ సిబ్బంది సుధీర్, వెల్ఫేర్ జ్యోత్స్న, తదితరులు.

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు గారు ని ఘనంగా సన్మానించిన జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కామిశెట్టి సాయిబాబు**



బాపట్ల నేటి శుభోదయఫిబ్రవరి 28 : బాపట్ల పట్టణంలో ఉత్సాహంగా సాగింది. శనివారం బాపట్ల పట్టణం లోని 23వ వార్డు ఉమ్మారెడ్డి సరోజిని దేవి కాలనీలలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులకు పెన్షన్ నగదును అందజేస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:- "పేదవాడి కష్టాన్ని తన కష్టంగా భావించి, అధికారంలోకి వచ్చిన మొదటి రోజే పెన్షన్ పెంపు ఫైలుపై సంతకం చేసిన అపర భగీరథుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కొనియాడారు. ఎన్నికల హామీ మేరకు పెంచిన పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి అందించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఒకటో తారీఖు ఆదివారం (సెలవు దినం) కావడంతో, లబ్ధిదారులకు పెన్షన్ అందడంలో ఏ చిన్న జాప్యం జరగకూడదని ముఖ్యమంత్రి ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రజల సౌకర్యం కోసం శనివారమే ఈ పంపిణీ చేపట్టడం మన ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. పేదవాడి ఆకలి కష్టాలను తన కష్టంగా భావించి, దేశంలోనే ఎక్కడా లేని విధంగా భారీగా పెన్షన్లు పెంచిన ఘనత ఆయనకే దక్కుతుంది అని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కొనియాడారు. గతంలో కంటే పెరిగిన పెన్షన్ లబ్ధిదారుల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపుతుందని, సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి ,జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కామిశెట్టి సాయిబాబు, 23వ వార్డు ప్రెసిడెంట్ దర్మేందర్ రెడ్డి, బీజేపి నాయకులు బాల నారాయణ, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన మరియు బిజెపి నాయకులు, వార్డు అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు పెద్ద ఎత్తున మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. తమ వద్దకు నేరుగా వచ్చి పెన్షన్ అందించిన ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాజీ పాలెంలో పల్లెనిద్ర ప్రజలతో మమేకమైన ఎస్సై మర్రి వెంకట శివ కుమార్



బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 28 :బాపట్ల నియోజకవర్గం, చందోలు మండలం పరిధిలోని కాజీ పాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఎస్సై మర్రి వెంకట శివ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామాల్లో శాంతి భద్రతలను బలోపేతం చేయడం, ప్రజలకు పోలీసులపై విశ్వాసం పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.కాలనీలోని ప్రజలతో నేరుగా ముచ్చటించిన ఎస్సై, వారి సమస్యలు, ఇబ్బందులను తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలమని పేర్కొంటూ, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఎస్సై, యువత చెడు మార్గాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి వైపు దృష్టి సారించాలని సూచించారు. సమాజంలో శాంతి, భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు.ఈ సందర్భంగా కాలనీలోని చిన్నపిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసి వారిలో ఆనందం నింపారు. రాత్రి వేళల్లో పోలీసులు గ్రామంలోనే మకాం వేసి ప్రజలతో కలసి ఉండడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రజలకు మరింత చేరువగా ఉండేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

# ఇంటి ఇంటికి వెళ్ళి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ను స్వయంగా పంపిణీ చేసిన విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ

**-ఆదివారం సెలవు దినం కావటంతో ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేస్తున్నాం**

**-యార్లగడ్డ వెంకట్రావ్**

**-నియోజక వర్గంలో 47,406 మంది లబ్ధిదారులకు రూ.20 కోట్ల 38 లక్షల 66 వేల రూపాయల మొత్తాన్ని పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం**

**-నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా నిరంతరం పనిచేస్తా**






ఉంగుటూరు, ఫిబ్రవరి 28 (అజయ్ నారగాని - నేటి శు భోదయ ) :దేశం లోనే ఎక్కడ లేని విధం గా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం రాష్ట్రం లో జరుగుతుందని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం ఆయన ఉంగుటూరు మండలం కొయ్యగూరపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో 2.30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించారు. అక్కడి నుండి పొణుకుమాడు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే, తానా సెక్రటరీ కసుకుర్తి రాజాతో కలిసి ఎన్ఆర్ఐ తానా తరపున రైతులకు 10 లక్షల రూపాయల విలువైన స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, ప్రతి నెలా ఒకటవ తేదీన అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పెన్షన్లను ఇంటింటికి వెళ్లి అందజేస్తున్నామని తెలిపారు. ఒకటవ తేదీ ఆదివారం కావడంతో, లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా శనివారమే ఈ పంపిణీ చేపట్టామని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పటికీ, ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. గన్నవరం నియోజకవర్గంలో మొత్తం 47,406 మంది లబ్ధిదారులకు 20 కోట్ల 38 లక్షల 66 వేల రూపాయల మొత్తాన్ని పెన్షన్ల రూపంలో అందజేసినట్లు వివరించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గాన్ని నిలువుదోపిడీ చేశారని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వ హయంలో గన్నవరం, బాపులపాడు మండలాలకు ఒకే తాసిల్దార్ ఉండటంతో అధికారం దుర్వినియోగం అయిందని, రెవిన్యూ రికార్డుల్లో భారీగా ట్యాంపరింగ్ జరిగిందని ఆరోపించారు. గన్నవరంలో ప్రస్తుత ఎమ్మార్వో కబ్జా కోరల నుండి 35 ఎకరాల ప్రభుత్వ భూమిని రికవరీ చేయడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రూరల్ ప్రాంతానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ కేటాయింపునకు సీఎం నుండి అంగీకారం లభించిందని, డిసిపి మురళి మరియు స్థానిక తాసిల్దార్లతో స్థల పరిశీలనపై చర్చించామని తెలిపారు. రాబోయే రోజుల్లో నున్న పోలీస్ స్టేషన్ను ఎస్హెచ్ఓ పరిధిలోకి తీసుకురావడానికి, రామవరప్పాడులో సర్కిల్ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గన్నవరంలో త్వరలోనే అన్న క్యాంటీన్ను ప్రారంభిస్తామని, రామవరప్పాడులో కూడా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నైనవరంలో కృష్ణా యూనివర్సిటీని, ఎయిర్పోర్ట్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిలో కేంద్ర ప్రభుత్వ సంస్థ సీ-డాక్ ను తీసుకురావడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని యార్లగడ్డ వెంకట్రావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొండేటి వెంకటేశ్వరరావు, సుంకర రాజేష్, సుంకర రాజేంద్రప్రసాద్, కొండ రాంబాబు, కొలవేంటి నాగబాబు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్, బోడపాటి రవికుమార్, మేడేపల్లి రమ, తుమ్మల లత, పోతినేని రామకృష్ణ, దాసరి వెంకట బాపినీడు, కొరివి మాధవి, కొణిజేటి సాంబయ్య, కొల్లిపల్లి జైపాల్, పాతూరు రత్నాకర్, దాసరి నాగేంద్ర, తుమ్మల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండలో కనుల పండువగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి రథోత్సవం.

**- వేలాదిమంది భక్త జనులతో కిక్కిరిసిపోయిన కోరుకొండ పుర వీధుల...**

**ఆకట్టుకున్న దాతల వితరణలు...!**

**- కోరుకొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే 'బత్తుల'..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కోరుకొండ గ్రామంలో వేంచేసియున్న స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జరిగిన భారీ ఎత్తున రథోత్సవం కార్యక్రమంలో వేలాది మంది భక్తజనుల హాజరయ్యారు. దీంతో భక్తులు, సందర్శకుల రాకతో కోరుకొండ పురవీధులు కిక్కిరిసిపోయాయి. ముందుగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్వి రంగరాజు భట్టారు, స్థానిక శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కొబ్బరికాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు.దానికి ముందు ఆలయంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మిలు దర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేదమంత్రాలు, బ్యాండ్ మేళాలు, విచిత్ర వేషధారణలో 'గోవింద.. గోవింద' నామస్మరణల మధ్య స్వామి వారి రథం ముందుకు కదిలింది. సాయంత్రం 6 గంటలకు గ్రామోత్సవం కొనసాగి స్థానిక





రదశాల వద్దకు విజయవంతం చేరుకుంది. దేవదాయ శాఖ అధికారులు, గ్రామస్తులు, భక్తులు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల ఉద్యోగుల సహాయ సహకారాలతో కార్యక్రమ విజయవంతంగా కొనసాగిందని భక్తులు, ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.... రాజానగరం నియోజకవర్గంలో స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించడం జరిగిందని.. సర్వ మానవాళిని రక్షించాలని.. రాజానగరం నియోజకవర్గం ప్రజలందరూ కూడా సుఖంగా సంతోషంగా హాయిగా ఆనందంగా ఉండాలని అలాగే స్వామి వారి అనుగ్రహం అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానని తెలిపారు. ఈ అవకాశాన్ని స్వామి వారి అనుగ్రహం, నియోజకవర్గ ప్రజల ఆశీర్వచనంగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు. ఆ ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు , భక్తులు భారీగా పాల్గొన్నారు..

## నేటి సైన్స్ విద్యార్థులే రేపటి భావి శాస్త్రవేత్తలు



పులిచెర్ల, ఫిబ్రవరి 28,(నేటి శుభోదయ) :నేటి సైన్స్ విద్యార్థులే రేపటి భావిశాస్త్రవేత్తలు కావాలని ప్రిన్సిపాల్ రాధా రాణి అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం, పులిచెర్ల మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో శనివారం ప్రిన్సిపాల్ రాధా రాణి ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ రాధా రాణి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచి సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని అప్పుడే కొత్త కొత్త ప్రయోగాలు ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందని అన్నారు. మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త అబ్దుల్ కలాంను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన ప్రయోగాలను పరిశీలించి ఉత్తమ ప్రయోగాలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు పాలనలోనే. అన్ని వర్గాల సంక్షేమం



పులిచెర్ల, ఫిబ్రవరి 28,(నేటి శుభోదయ) :ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద రెడ్డి అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం 106 రామిరెడ్డిగారి పల్లి లో శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు టిడిపి నాయకులు ఆనందరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీ బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల మంచి కోసం సీఎం చంద్రబాబు గొప్ప ఆలోచనలు చేస్తున్నారు

**-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-30వవార్డులో ఆత్మీయ పలకరింపులతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**-కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే రాముకు కృతజ్ఞతలు చెప్పిన...నూతన లబ్ధిదారులు**



గుడివాడ ఫిబ్రవరి28 ( అజయ్ నారగని - నేటి శు భోదయ ) :నిరంతరం ప్రజల మంచి కోసం ఆలోచించే సీఎం చంద్రబాబు ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణం 30వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పాల్గొన్నారు. నూతనంగా మంజూరైన పెన్షన్లతో పాటుగా పలువురు లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరిస్తూ ఎమ్మెల్యే రాము ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదును పంపిణీ చేశారు. నూతన పెన్షన్ నగదు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే రాము మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే రాము విలేకరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు ప్రణాళిక ప్రకారం కొత్త పెన్షన్ల మంజూరును నిరంతర ప్రక్రియగా చేయడమే కాకుండా, వితంతు పెన్షన్లు ప్రక్రియను సులభతరం చేశారన్నారు. గొప్ప ఆలోచనలతో సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల గురించి ఆలోచిస్తూ అనేక మంచి పనులు చేస్తుందన్నారు. కార్యాలయాల్లో కూర్చొని చట్టాలు చేయడం కాదు ప్రజల మధ్య ఉంటూ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మనం వారిని ఆదుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా గుడివాడ నియోజకవర్గంలో పర్యటిస్తున్నానని పేర్కొన్నారు.గుడివాడ అభివృద్ధికి ప్రజలు ఇస్తున్న మద్దతు చూస్తుంటే నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్,టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పండ్రాజు సాంబయ్య,చేకూరు జగన్ మోహన్ రావు, పోలాసి ఉమ, విశ్వనాథ్, కోడూరు ప్రభు,బుడబల్ల హరి,30వ వార్డు నాయకులు రామిదేని వేణు, మజ్జాడ నాగరాజు, వంగపండు ఆదినారాయణ, దేవాది నాగేశ్వరరావు, పోలవరపు శ్రీనివాస్, పమిడి సుబ్రహ్మణ్యం, వెల్లారి నరేంద్ర, తాటాకుల రాంబాబు, మారగాని లలిత కుమారి, పీరు సాహెబ్, టెక్కలి నాగరాజు, తాడేపల్లి శ్రీనివాస్, జనసేన నాయకులు సుభాషిని,సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో సత్యం రెడ్డి సేవలు ప్రశంసనీయం




పులిచెర్ల, ఫిబ్రవరి 28,(నేటి శుభోదయ) : విధి నిర్వహణలో డిప్యూటీ ఎంపీడీవో (జి ఎస్ డబ్ల్యు ఎస్) సత్యం రెడ్డి సేవలు ప్రశంసనీయమని చిత్తూరు జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు అన్నారు. పులిచెర్ల మండల డిప్యూటీ ఎంపీడీవో సత్యం రెడ్డి శనివారం పదవి విరమణ చెందారు ఈ సందర్భంగా కల్లూరు జిల్లా పరిషత్ విశ్రాంత భవనంలో సత్యం రెడ్డికి సన్మాన వీడ్కోలు సమావేశం నిర్వహించారు డిడిఓ రవికుమార్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖలో సుదీర్ఘంగా విధులు నిర్వహించి అటు ప్రజలు ఇటు అధికారుల మన్ననలు పొందారని అన్నారు అనంతరం సత్యం రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పులిచెర్ల ఎంపీడీవో రాజశేఖర్ బాబు, పూతలపట్టు ఎంపీడీవో నాగరాజు, పులిచెర్ల డిప్యూటీ ఎంపీడీవో హరికుమార్, రొంపిచర్ల డిప్యూటీ ఎంపీడీవోలు మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సదుం డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, పులిచెర్ల మండల పరిపాలన అధికారి మునిరాజు, సీనియర్ అసిస్టెంట్ శేషాద్రి, జూనియర్ అసిస్టెంట్ జ్యోష్న, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ బ్రహ్మోత్సవాల సందర్భంగా కర్ర సాము పోటీల విజేత శివ కుమార్



యాడికి ఫిబ్రవరి 28 అనంతపురం జిల్లా రిపోర్టర్ : బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జెసి ఫ్యామిలీ మరియు గ్రామ పెద్దలు, భక్తాదులు ఆధ్వర్యంలో ఆలయం ప్రాంగణం నందు కర్ర సాము పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ పోటీల యందు విజేతగా నిలిచిన శివ కుమార్ కు మొదటి బహుమతి ని దాతలు టీడీపీ నాయకులు వీరా రెడ్డి పల్లి ఉప సర్పంచ్ జల్లా గంగిరెడ్డి 10 వేల రూపాయలు మొదటి బహుమతిగా అందజేయడం జరిగినది. రెండవ బహుమతి విజేత గా నిలిచిన నాగార్జున కు టిడిపి నాయకులు కడ్డీల నాగేంద్ర మరియు ముత్యాలు 6000 రూపాయలు రెండవ బహుమతి అందజేయడం జరిగినది.మూడో బహుమతి విజేతగా నిలిచిన శ్రీకర్ కు మూడో బహుమతి దాతలు జనసేన కార్యదర్శులు పప్పు వెంకటేష్, మరియు మధు ఆచారి



కలసి 4వేల రూపాయలు అందజేయడం జరిగినది. బహుమతులు అందించిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సత్కరించారు. న్యాయ నిర్ణేతలు యోగా గురువు గరిడి శివన్న ని జనార్ధన్ నాయుడుని సన్మానించారు..అలాగే వయసులో 60 సంవత్సరాల పైబడినా కూడా యువకుల్లా కరసాము చేసిన ఎరుకల నారాయణ,వెంకటేష్,కమలపాడు గ్రామానికి చెందిన శేఖర్, రామన్న గుడిసెలుకు చెందిన

# చేతి వృత్తుదారుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం చేయూత

-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

టైలర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



గుడివాడ ఫిబ్రవరి 28 ( అజయ్ నారగాని- నేటి శుభోదయ ): రాష్ట్రంలోని చేతి వృత్తుదారుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహాలను అందిస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ది గుడివాడ టైలర్స్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఏలూరు రోడ్డులోని టైలరింగ్ స్ట్రీట్ వద్ద జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు, కూటమి నేతలతో కలిసి టైలర్స్ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే రాము మిషన్ సృష్టికర్త విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ దర్జీ సోదరులకు టైలర్స్ డే శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్రంలోని టైలర్స్ తో పాటుగా,ఇతర చేతి వృత్తిదారుల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. సాంకేతికంగా ఎన్ని మార్పులు వచ్చినా, నైపుణ్యం ఉన్నవారికి ఉపాధి కొరత ఉండదన్నారు. గుడివాడలో చేతివృత్తుదారుల సమస్యల పరిష్కారానికి తాను అన్నివేళలా అందుబాటులో ఉంటూ సహకరిస్తానని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, రామిదేని వేణుబాబు, సయ్యద్ గఫార్, టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు లంకపల్లి లాజర్, అసోసియేషన్ నాయకులు శ్రీనివాసరావు,కలపాల సత్యనారాయణ, మంగరాజు, చలసాని ఉమారాణి, పిన్నమనేని కవిత, అన్నపూర్ణ, సానా పద్మావతి, రెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, ఫిబ్రవరి 29, (బేతురంగా, నేటి శుభోదయ) :జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామంలో గ్రామానికి చెందిన అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వారి ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లను స్వయంగా అందజేశారు. అనంతరం గ్రామానికి చెందిన ఆరుగురు వివిధ అనారోగ్యాలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితుల బిల్లులను స్థానిక నాయకులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన, తమ సిఫార్సుతో ముఖ్యమంత్రి



సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. ఈరోజు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఆరుగురి ఇళ్లకు వెళ్లి స్వయంగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి పరామర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని, పేదలకు వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి విశ్వనాథం, తాళ్లూరు వెంకటేశ్వర్లు, ముత్తినేని అశోక్, రావూరి శ్రీనివాసరావు, మల్లెబోయిన జ్వాలా, జగ్గయ్యపేట మండల సమైక్య అధ్యక్షురాలు నాయిని రజిని, డోగుపర్తి నాగభూషణం, పసుమర్తి మహేష్, కారుపాటి వినోద్ (పండు), నీటి సంఘం ప్రెసిడెంట్ గాలం కృష్ణ, ఆలూరి రమణ, గాలం నాగేశ్వరరావు, ఎనికె గోపి, పాము సుధీర్, పాము మహేష్, వేల్పుల విజయ్ కుమార్, రోళ్ళకంటి వరబాబు, షేకు ఘఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలను పరిరక్షించాలి - సామాజిక కార్యకర్త కర్లపాటి



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట ఫిబ్రవరి 28 (బేతురంగా,నేటి శుభోదయ) :విచారణ సంస్థలు రాజకీయ ప్రభావానికి లోనవుతున్నాయనే భావన నానాటికి ప్రజల్లో పెరుగుతుందని సామాజిక కార్యకర్త కర్లపాటి వెంకట శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. న్యూ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై నమోదైన ఎక్సైజ్ పాలసీ కేసులో కోర్టు ఉపశమనం ఇచ్చిన నేపథ్యంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఇది ఒక వ్యక్తి లేదా పార్టీ గెలుపు కాదని ఇది మన ప్రజాస్వామ్య వ్యవస్థ పై రాజ్యాంగ విలువలపై అందరం ఆలోచించాల్సిన సమయం అన్నారు. గత రెండు దశాబ్దాలుగా దేశ రాజకీయాల్లో ఒక ఆందోళనకరమైన ధోరణి కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న పార్టీలు పై అధికార దుర్వినియోగం ఆరోపణ వస్తున్నాయని, విచారణ సంస్థలు రాజకీయ ప్రభావానికి లోనవుతున్నాయి అనే భావన ప్రజల్లో పెరుగుతుందన్నారు. ముఖ్యంగా సిబిఐ, ఈడి వంటి విచారణ సంస్థలు స్వతంత్రంగా పని చేయాలే తప్ప అవి ఎవరికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా కనిపించకూడదు అన్నారు. రాష్ట్రంలో ఎన్ చంద్రబాబు నాయుడు అరెస్ట్ కూడా పెద్ద చర్చకు దారి తీసిందన్నారు. ఈ ఘటనలను పరిశీలిస్తే రాజకీయ పోరాటాలు న్యాయస్థానాల ద్వారానే సాగాలన్న భావన కలుగుతుందన్నారు. కార్యనిర్వాహక వ్యవస్థ పూర్తిగా రాజకీయ వ్యవస్థకు లొంగి పోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారిందన్నారు. అధికారాల విభజన సక్రమంగా అమలు అయితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అధికార పార్టీలు రాజ్యాంగ నైతికతకు కట్టుబడి ఉండాలని ప్రతిపక్షాలు ఆరోపణల రాజకీయానికి పరిమితం కాకుండా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని, రాజకీయ సంస్కృతి క్షీణించకుండా, పరస్పర గౌరవం పెరిగేలా వ్యవహరించాలని ఆయన కోరారు. విచారణ సంస్థల స్వతంత్రత, న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం, రాజకీయ నాయకుల రాజ్యాంగపరమైన బాధ్యత ప్రజాస్వామ్యానికి కీలకమన్నారు. రాజకీయ విభేదాల కన్నా రాజ్యాంగ విలువలదే పై చేయిగా ఉండాలన్నారు. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలు అధికారం కాదని బాధ్యత , పారదర్శకత, నైతికత అని పేర్కొన్నారు. ఈ విలువలను సంరక్షించడంలో అధికార ప్రతిపక్షానికి సమాన బాధ్యత ఉందన్నారు.

# జగ్గయపేట యువతకు ఉపాధి దిశగా ముందడుగు 13 మందిని టాటా ఎలక్ట్రానిక్స్ ఉద్యోగాలకు పంపించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట ఫిబ్రవరి 28 (బేతురంగా శుభోదయ) :జగ్గయపేట నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో భాగంగా, ఈ రోజు 13 మంది యువతిని/యువకులను టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థలో ఉద్యోగాల్లో చేరేందుకు తమిళనాడు రాష్ట్రంలోని హోసూరు యూనిట్‌కు పంపించారు.ఈ సందర్భంగా జగ్గయపేట నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీరాం రాజుగోపాల్ (తాతయ్య) అభ్యర్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, వారు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకునేలా ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి పంపించారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండి నాయకత్వం వహించాలి, సమాన అవకాశాలతో తమ ప్రతిభను చాటాలి అని ఆయన పేర్కొన్నారు. మహిళా సాధికారత సమాజ ప్రగతికి మూలాధారం అని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని యువతిని ప్రోత్సహించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని స్థిరమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షిస్తూ, స్థానిక యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ టైలర్స్ డే దినోత్సవం




ఎన్టీఆర్ జిల్లా ,వత్సవాయి , ఫిబ్రవరి 28(బేతురంగా నేటి శుభోదయ) :విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ టైలర్స్ డే దినోత్సవ వేడుకలకు ట్రస్ట్ చైర్మన్ చిరుమామిళ్ల హనుమంతరావు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అన్ని రంగులను ముందుకు సాగాలని ప్రత్యేకించి మహిళలు తన కాళ్లపై తన నిలబడటానికి తన కుటుంబాన్ని పోషించుకోవడానికి కుట్టు మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఇక్కడే కాదని అంతర్జాతీయంగా కూడా జరుగుతున్న ఓ పెద్ద పండుగ లాంటిదని ఈ రంగంలో మహిళలందరూ రాణించాలని తెలియజేశారు ముఖ్య అతిథిగా వత్సవాయి గ్రామ ప్రముఖులు పెంటి శ్రీనివాసరావు మాట్లాడుత మహిళల కుట్టు మిషన్ తో పాటుగా వివిధ రంగాల్లో నైపుణ్యం సంపాదించిన ఆర్థికంగా ఎదగాలని ఆన్లైన్ ఫ్లాట్ ఫార్మ్స్, వాటిలో కుటీర పరిశ్రమలకు కూడా చోటు ఉందని



దిన్ని ఉపయోగించుకొని ఎదగాలని ఇప్పుడున్న సాంకేతికతను కూడా ఉపయోగించుకొని మహిళలు మరింత ఆర్థిక పరిపుష్టం కావాలని తెలియజేశారుఅనంతరం వత్సవాయి గ్రామంలోని సీనియర్ టైలర్స్ డీకొండ కృష్ణమూర్తి, సిద్ధంశెట్టి కృష్ణమూర్తిలను సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో వి. బేబీ సిహెచ్ .కిరణ్మయి, వి.రమ విజ్ఞాన కేంద్రం సమన్వయ కమిటీ సభ్యులు సిహెచ్. జనార్దన్ రావు, ట్రస్ట్ కమిటీ సభ్యులు బి.రాము మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తుకు ‘అఖండ’ భరోసా పదవ తరగతి విద్యార్థినులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేసిన

అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు మరియు జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ నాయకులు వినుకోట సురేష్



బాపట్ల నేటి శుభోదయఫిబ్రవరి 28 :పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి బాపట్ల కీర్తిని చాటాలి జనసేన నాయకులు విన్నకోట సురేష్ ప్రభుత్వ బాలికల హాస్టల్‌లో ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరీ అందజేత విద్యార్థులకు అండగా నిలుస్తున్న అఖండ ఫౌండేషన్ పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన మలుపు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, బాపట్ల జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలబెట్టాలి“ అని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ పిలుపునిచ్చారు. శనివారం బాపట్ల పట్టణం 28వ వార్డులోని ప్రభుత్వ బాలికల హాస్టల్ నందు పదవ తరగతి విద్యార్థినులకు అఖండ ఫౌండేషన్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్సిల్స్, స్కేల్స్ పెన్నులను పంపిణీ చేశారు. పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో, విద్యార్థినులకు ప్రోత్సాహాన్ని అందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ మాట్లాడుతూ.. విద్యార్థినులు కష్టాలను అధిగమించి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కోరారు. అఖండ ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్య రంగాల్లో నిరుపేదలకు తమ వంతు సాయం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులు ఏ విషయంలోనూ వెనుకబడకూడదనే ఉద్దేశంతోనే ఈ చిన్నపాటి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. పరీక్షా సామగ్రి అందుకున్న విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేస్తూ, తమను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసారి ఫలితాల్లో బాపట్లకు మంచి ర్యాంకులు తీసుకువస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జనసేన నాయకులు కారుమూరు ఆంజనేయులు, గొట్టిపాటి శ్రీకృష్ణ మహేష్, పసుపులేటి మహేష్, తోట గోపీనాథ్, నరేష్, విజయరావు, సతీష్, సాంబ తదితరులు పాల్గొన్నారు. 28వ వార్డు జనసేన కార్యకర్తలు ఈ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.

# చంద్ర గ్రహణం కారణంగా మార్చి 1, 2వ తేదీల్లో ఎస్. ఎస్. డి టోకెన్ల జారీ రద్దు



తిరుమల, ఫిబ్రవరి 28 ( అజయ్ నారగాని- నేటి శుభోదయ ) తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించిన విధంగా మార్చి 3వ తేదిన చంద్ర గ్రహణం కారణంగా మార్చి 2, 3వ తేదీలలో శ్రీవారి దర్శనాలకు సంబంధించి తిరుపతిలో జారీ చేసే స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్లు జారీ చేయబడవు. మార్చ్ 2, 3వ తేదీలకు సంబంధించిన ఎస్. ఎస్. డి టోకెన్లు ముందురోజు మార్చి 1, 2వ తేదీల్లో జారీ చేయబడవు. మరలా మార్చి 4వ తేది దర్శనానికి సంబంధించిన ఎస్. ఎస్. డి టోకెన్లను మార్చి 3వ తేదిన జారీ చేయడం జరుగుతుంది.అదేవిధంగా మార్చి 3వ తేది వీఐపీ బ్రేక్ దర్శనాలను కూడా రద్దు చేయడమైనది. ఈ కారణంగా మార్చి 2వ తేదిన వీఐపీ దర్శన సిఫార్సు లేఖలు స్వీకరించబడవని తెలిపారు.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులు టీటీడీకి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

# శ్రీ ప్రజ్ఞ స్కూల్ లో ఘనంగా సైన్స్ దినోత్సవం

ఉపాధ్యాయులు విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీయాలి

ముఖ్య అతిథిగా జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా,జగ్గంపేట, ఫిబ్రవరి 28 నేటి శుభోదయ :జగ్గంపేట లో శ్రీ ప్రజ్ఞ స్కూల్ లో విజ్ఞాన శాస్త్ర పితామహుడు సి వి రామన్ జయంతి, జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనశాలను , సాంప్రదాయ వంటకాలు ప్రదర్శనశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ముఖ్య అతిథిగా హాజరైన కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్య తో పాటు విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను ఉపాధ్యాయులు వెలికి తీయాలని,వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు ద్వారా విద్యార్థుల ఆలోచనాశక్తి పెరుగుతుందని తెలిపారు.అన్ని పాఠశాలల్లో ఈ తరహా ప్రాజెక్టుల వల్ల విద్యార్థులకు చిననాటి నుండి పరిశోధనలు చేసే ఆసక్తి కలుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి చేసిన ప్రాజెక్టులను స్వయంగా పరిశీలించారు. సాంప్రదాయ వంటకాలను రుచి చూసి అభినందించారు. జ్యోతుల నవీన్ తో పాటు వచ్చిన అతిథులందరినీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట, గండేపల్లి మండలాల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, పోతుల మోహనరావు,పాండ్రంకి రాంబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల రామాంజనేయులు, జాస్తి వసంత్ , రాయి సాయి, పీలా మహేష్, శ్రీ ప్రజ్ఞ డైరెక్టర్ తుమ్మల శ్వేత, కాలేజ్ ప్రిన్సిపాల్ కె అభి, హై స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ తోట నాగలక్ష్మి, ఇంచార్జీ కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాకాల సి.ఐ గా బాధ్యతలు చేపట్టిన చిన్న గోవిందు



పులిచెర్ల, ఫిబ్రవరి 28,(నేటి శుభోదయ) :తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్ లో పాకాల సి.ఐ గా టి.చిన్న గోవిందు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఎస్.ఐ తరుణ్,పోలీస్ సిబ్బంది పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. మండలంలోని పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సి.ఐ టి.చిన్న గోవిందు మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం ఎం.ఆర్.పల్లి పోలీస్ స్టేషన్ నుంచి బదిలీ పై పాకాల సి.ఐ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.ఇక్కడ పనిచేస్తున్న సి.ఐ సుదర్శన్ ప్రసాద్ బదిలీ పై డి.సి.ఆర్.బి ఆఫీసుకు వెళ్లారు.పోలీస సిబ్బంది కలిసి సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు.పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానులేనని,ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో ఎక్కడైనా కోడిపందాలు,పేకాట,అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సైకో పేటీఎం బ్యాచ్ రెచ్చిపోతే తాటతీస్తాం..!

తరాలు మారిన పిన్నెల్లి సోదర్ల నేర చరిత్రను మరవరు ..!

జల్ జీవన్,అమృత్ స్కీములతో తాగునీటికి శాశ్వత పరిష్కారం..!

వరికపూడిశెల పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం..!

-మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల : ఆర్ సి ఇంచార్జ్ ఫిబ్రవరి 28; నేటిశుభోదయ :వైసీపీ సైకో పేటిఎం బ్యాచ్ రెచ్చిపోతే తాటతీస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. శనివారం స్థానిక 28. 29 వ వార్డుల నందు పర్యటించి, ఆయన వార్డుల్లో రూ. 2.55 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లను, డ్రైనేజీలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాలో విషపు రాతలు రాస్తున్న వైసీపీ పేటీఎం టీం పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. త్వరలో బ్లూ బ్యాచ్ కు బుద్ధి చెప్తుమని మండిపడ్డారు. రెండు దశాబ్ధాలుగా మాచర్ల నియోజకవర్గాన్ని దారుణంగా దోచుకుని, దందాలకు పాల్పడిన పిన్నెల్లి సోదర్లు అవినీతిని తరతరాలు చెప్పుకుంటాయని విమర్శించారు. నియోజకవర్గాన్ని లూటీ చేసి.., ప్రజా సమస్యలను గాలికొదిలేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుంచే మాచర్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో అభివృద్ధి జరుగుతుంటే, అది



చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలకు దిగుతూ.., పేటీఎం సైకోలు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విమర్శించడానికి విషయం లేక, చేస్తున్న విష ప్రచారాన్ని మానుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆయన హెచ్చరించారు. జల్ జీవన్, అమృత్ స్కీములతో తాగునీటికి శాశ్వత పరిష్కారం..! కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగు, సాగు నీటికి సంబంధించిన ప్రాజెక్టు పనులు పరుగులు పెడుతున్నాయని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు. నియోజకవర్గంలో దాదాపు రూ. 1200 కోట్ల జల్ జీవన్ పనులు, రూ.130 కోట్లతో ప్రారంభంకానున్న అమృత్ స్కీమ్ ప్రాజెక్టుల పూర్తితో అనాదిగా నియోజకవర్గం ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తోందన్నారు. ఇప్పటికే పైపులైన్ పనులు గ్రామాల్లో శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. త్వరలో మౌళికవసతుల కల్పనకు మరిన్నీ శంకుస్థాపనలు జరుగుతాయని చెప్పారు. వరికపూడిశెల పూర్తి చేస్తాం ..! పల్నాడు ప్రజల జీవ నాడి వరికపూడిశెలను కూటమి ప్రభుత్వ హయంలో సీఎం చంద్రబాబు పూర్తి చేసి, జాతికి అంకితం చేస్తారని ఎమ్మెల్యే జూలకంటి పునరుద్ఘాటించారు. రూ. 3,100 కోట్లతో నిర్మిస్తున్న అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులకు త్వరలోనే శంకుస్థాపన కార్యక్రమాలు పూర్తి చేసుకుని, పనులు ప్రారంభిస్తామని ధీమా వ్యక్తం చేశారు. వరికపూడిశెల పూర్తి అయితే, వేల ఎకరాలకు సాగు, లక్షలాది మంది తాగు నీరు అందుతోందని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో ఆయన వెంట కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వేట్లపాలెం ఘటన మాటలకందని విషాదం

ప్రమాదంలో పెద్ద ఎత్తున కార్మికులు మృతి చెందడం బాధాకరం

బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటాం

కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



కాకినాడ జిల్లా,ఫిబ్రవరి 28 సామర్లకోట నేటి శుభోదయ :సామర్లకోట మండలం, వేట్లపాలెం గ్రామంలో బాణాసంచా తయారీ కేంద్రంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుళ్ళు ఘటన మాటలకందని విషాదమని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ హుటాహుటిన వేట్లపాలెంలో ఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు స్వయంగా పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రెవెన్యూ అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేశారు. అనంతరం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఘటనా స్థలం నుండి నేరుగా కాకినాడ జిజిహెచ్ కు చేరుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు కోరారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రమాదంలో పెద్ద ఎత్తున కార్మికులు మృతి చెందడం బాధాకరమని, బాధిత కుటుంబ సభ్యులను అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు.

# ఘనముగా సైన్స్ డే

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్**



కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 28 నేటి శుభోదయ :వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనముగా సైన్స్ డే జరిపించినారు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొని మాట్లాడుతూ ముందుగా అందరికీ జాతీయ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం యొక్క ప్రాముఖ్యత మరియు దని ఉపయోగాలు ప్రజలకు తెలియజేయడమే జాతీయ సైన్స్ యొక్క ముఖ్య ఉద్దేశం 1986లో నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవం గా ప్రకటించాలని భారత ప్రభుత్వాన్ని కోరగా భారత ప్రభుత్వం ప్రకటించింది 1987 నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవం జరుపుకుంటున్నారు చంద్రశేఖర్ వెంకటరామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన రోజైన ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవంగా ప్రకటించారు రామన్ ప్రభావం సముద్రపు నీటిపై సూర్యకాంతి పడినప్పుడు ఆ కాంతి లోనే నీలిరంగు ఎక్కువగా పరిక్షేపం చెంది మన కంటికి చేరడం వలన సముద్రం నీలంగా కనిపిస్తుందని సివి రామన్ సిద్ధాంతికరించారు ఇలా ద్రవాలపై పడిన కాంతి కిరణాలు ఎలా పరిక్షేపన చెందుతాయో తెలిపే పరిశోధన ఫలితాన్ని రామన్ ప్రభావం అంటారు కాంతి కిరణాలు ఒక ద్రవపదార్థంపై పడినప్పుడు ఆ కాంతి పరిక్షేపం చెందుతుంది అంతే పడిన కాంచీలో కొంత భాగం మాత్రమే వేరే పౌనః పుణ్యంతో చెదురుతుంది ఇదే రామన్న ఎఫెక్ట్ దీన్ని కనుగొన్నందుకు ఆయనకు 1930లో నోబెల్ బహుమతిని అందుకున్నారు. వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పులి ప్రసాద్ ఏర్పాటుచేసిన సివి రామన్ జాతీయ అవార్డును సైన్స్ ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసినారు ఈ కార్యక్రమంలో పోబోలు స్వామి మాదారపు వీరబాబు కురుమళ్ళ నాగేశ్వరరావు, దాడి చిన్న బుజ్జి,కాయలకళ్యాణ్,ఉపాధ్యాయులు హుస్నారా బేగం మూర్తి కళ్యాణ చక్రవర్తి బంగారయ్య వి ఎస్ ప్రసాద్ ఎం విజయలక్ష్మి చిన్న తదితరులు పాల్గొన్నారు

## 'అంకితభావం, నిబద్ధత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సొంతశీ..'

**– రాజానగరం మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే 'బత్తుల'**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం రాజానగరం మండలం స్వరూప నగర్ గ్రామానికి చెందిన పలువురికి స్వయంగా పింఛన్ అందజేసి, ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా మీకు మేమున్నాం అంటూ రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ... రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీలో ఏపీ ప్రభుత్వం ఒక పండుగలా నిర్వహిస్తుందని..కొత్తగా పెన్షన్ మంజూరు విధానంలో కీలక మార్పులు తీసుకువచ్చి లబ్దిదారులకు త్వరితగతిన పెన్షన్ అందేలా చేస్తున్నామని.. అంకితభావం, నిబద్ధత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సొంతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఏరియా వైద్యశాల శానిటేషన్ వర్కర్స్ కు నూతన యూనిఫామ్ పంపిణీ: డాక్టర్ సర్దార్



బాపట్ల నేటి శుభోదయ ఫిబ్రవరి 28:బాపట్ల ఏరియా వైద్యశాల యందు నూతన కాంట్రాక్టర్ గా బాధ్యతలు చేపట్టిన క్వాలిటీ, ప్రాపర్టీ మేనేజ్మెంట్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శానిటేషన్ కార్మికులకు రెండు జతల యూనిఫాములను పంపిణీ చేశారు. ఏరియా వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ సిద్ధార్థ చేతుల మీదుగా 17 మంది కార్మికులకు, సూపర్వైజర్లకు వేరు వేరు యూనిఫాములను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధార్థ మాట్లాడుతూ, నూతన కాంట్రాక్టర్లచే వైద్యశాల శానిటేషన్ పనులను వేగవంతం చేయవలసినదిగా సూచించారు. అదేవిధంగా కార్మికులు బాధ్యతతో వైద్యశాలను పరిశుభ్రంగా ఉంచాల్సినదిగా కోరారు. ప్రతి డిపార్ట్మెంట్ నుండి యువకులైన వైద్యులు వైద్య సేవలో అందిస్తున్నారని, వారి అందరి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవలసినదిగా డాక్టర్ సిద్ధార్థ అభిప్రాయపడ్డారు. అలాగే వైద్య సహాయం కోసం ఏరియా హాస్పిటల్కు బాధితులు వచ్చి రోగిని అక్కడే వదిలేసి వెళ్లడం సరైన విధానం కాదన్నారు. శానిటేషన్ వర్కర్లు ఎంతో త్యాగదరితంగా పనిచేస్తున్నారని డాక్టర్ సిద్ధార్థ సిబ్బందిని అభినందించారు. బాధితులు కూడా వార్డులో ఉండే రోగులను దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య విషయంలో బాధ్యతతో మెలగాల్సినదిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది, సూపర్వైజర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.....

## నేడు సహస్ర గళ ఏకాదశ సహస్ర హనుమాన్ చాలీసా యజ్ఞం



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె) ;తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ఆదివారం సహస్ర గళ ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణ మహా యజ్ఞం జరగనుందని పెరవలి హిందూ ధర్మ పరిరక్షణ సేవా సమితి నిర్వాహకులు నాగభూషణం తెలిపారు. శనివారం రాత్రి స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మండపంలో చాలీసా పారాయణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోరుకొండ, గోకవరం, సీతానగరం, రాజానగరం, కొవ్వూరు మండలాలకు చెందిన 30కి పైగా పాఠశాలల నుండి 1008 మంది చిన్నారులతో 11 పర్యాయాలు హనుమాన్ చాలీసా పారాయణ, గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నారు.సుమారుగా 1,500 మంది చిన్నా , పెద్దా పాల్గొనున్నారు. కార్యక్రమంలో పి.శివాజీ, వి. వెంకట రమణ, ఈశ్వర్, అప్పలరాజు, ఆర్.పుల్లంరాజు. రాయభట్టు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఏంజెల్స్ స్కూల్ ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవం



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట ఫిబ్రవరి 28 ( బేతురంగా, నేటిశుభోదయ) :జగ్గయ్యపేట పట్టణం లిటిల్ ఏంజెల్స్ స్కూల్ ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,విద్యార్థిణిలు స్వయంగా తయారు చేసి సైన్స్ సంబంధించిన ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా 5వ తరగతి ముత్యాల దేవి మనోజ్ఞ తయారు చేసిన ఆర్టిఫిసియల్ ప్రోగ్రాం,8వ తరగతి యన్ వైష్ణవి తయారు చేసిన పొల్యూషన్ వాటి పట్ల కర్మాగారాలు తీసుకోవాల్సిన ప్రభుత్వ నిబంధనలు,9వ తరగతి జె నంద కిషోర్ తయారు చేసిన ఏఐ రోబో విశిష్టత ఆకర్షణీయంగా కనబడాయి. ఈ



సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఏఐ,ఆర్టిఫిసియల్ ప్రాధాన్యతను వివరించారు.ప్రిన్సిపాల్ యన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ లిటిల్ ఏంజెల్స్ స్కూల్ విద్యార్థుల విజ్ఞానాని,వారి ప్రతిభను వెలికి తీయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ యస్.వి.వి సత్యనారాయణ,సెక్రెటరీ శ్రీరాం భద్రినారాయణ,సైన్స్ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ యం శ్రీనివాసరావు,సైన్స్,ఉపాధ్యాయుల బృందం మరియు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలేజీ భవనం పైనుంచి దూకి ఉద్యోగి ఆత్మహత్య

కుటుంబ సమస్యల నేపథ్యంలో కాలేజీ ఉద్యోగి భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామ శివారులోని శ్రీ రామ్ నారాయణ కేడియా (ఎస్ఆర్ఎన్ కే) డిగ్రీ కళాశాలలో శనివారం చోటుచేసుకుంది. కాలేజీలో రికార్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న షేక్ అహ్మద్ (60) భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు కుటుంబ సమస్యలే కారణమని తెలిసింది. షేక్ అహ్మద్ నిజామాబాద్ జిల్లా బోధన్ ప్రాంతానికి చెందిన వాడని సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం డెడ్ బాడీని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రధానోపాధ్యాయురాలిపై డి ఈ ఓ కు ఫిర్యాదు చేసిన ఉపాధ్యాయుడు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తనను దుర్భాషలాడుతుందని ఆ పాఠశాల ఉపాధ్యాయుడు జగ్రామ్ నాయక్ జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఉపాధ్యాయుడు జాగ్రాం మాట్లాడుతూ తన మిత్రుడు సంజీవ్ కుమార్ పదవి విరమణ సందర్భంగా సెలవు మంజూరు చేయాలని కోరగా ప్రధానోపాధ్యాయురాలు సెలవు ఇవ్వకపోగా నానా దుర్భాషలాడినట్లు తెలిపారు. తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ సెలవు ఇవ్వకపోవడం పట్ల డీఈఓ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఫిర్యాదుంపట్ల ప్రధానోఉపాధ్యాయురాలు లక్ష్మిని వివరణ కోరగా పాఠశాల అడ్మినిస్ట్రేషన్ సంబంధించి అవకాశము లేనందున సెలవు ఇవ్వలేదని ఆమె స్పష్టం చేశారు.

## భాష్యం పాఠశాలలో విజ్ఞానోత్సవం ఘనంగా సైన్స్ ఫేర్ నిర్వహణ

షాద్‌నగర్‌లోని భాష్యం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎండి. యూనుస్, యూసుఫ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సైన్స్ ఫేర్ కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టేలా రూపొందించిన ఆవిష్కరణలు, ప్రాజెక్టులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్ హాజరై విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించారు. ఏసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని పిలుపునిచ్చారు. సీఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల నమూనాలు అర్థవంతంగా ఉన్నాయని, టెక్నాలజీతో పాటు విశ్లేషణాత్మక ఆలోచనలు పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. వారు విద్యార్థుల ప్రాజెక్టులను అడిగి తెలుసుకుని వారి ఆత్మవిశ్వాసాన్ని అభినందించారు. సైన్స్ ఫేర్‌లో వ్యర్థాల నిర్వహణ, సౌర శక్తి వినియోగం, రోబోటిక్స్, స్మార్ట్ అగ్రికల్చర్ సిస్టమ్స్, గృహ మరియు రహదారి భద్రతా సెన్సార్లపై చేసిన ప్రయోగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమం ముగింపులో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సుధీర్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో పర్యటించిన ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్

కామారెడ్డి జిల్లాపిట్లం మండలం, బుర్నాపూర్ , గాంధారి మండలం గండిపేట్ గ్రామాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పర్యటించారు. ఈ సందర్భంగా పిట్లం మండలం బుర్నాపూర్ మార్కెట్ యార్డ్ కు చేరుకున్న సందర్భంగా ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మెన్ ను అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సంబంధిత అధికారులు పూలమొక్క అందించి స్వాగతం పలికారు.అనంతరం బుర్నాపూర్ గ్రామంలో నెలకొన్న సమస్యల పై ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, అభ్యర్థనలు సంక్షేమ కార్యక్రమాల అమలు పై వివరాలు తెలుసుకున్నారు.గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా చైర్మన్ కి వివరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా బుర్నాపూర్ గ్రామపెద్దలతో మార్చి 9వ తేదీన ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.గండిపేట్ గ్రామం సమగ్ర అభివృద్ధి దిశగా సర్పంచ్ , ఉపసర్పంచ్ సమన్వయంతో కలసికట్టుగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ సూచించారు.గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే పరస్పర సహకారం , సమన్వయం పాటించడం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, రహదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సర్పంచ్, ఉప సర్పంచ్ లు ఐక్యంగా పనిచేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనిపిలుపునిచ్చారుగ్రామ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపట్టి గండిపేట్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు తహసీల్దార్ లు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన

కామారెడ్డిజిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, భిక్ నూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో లో రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాలప్రధానధ్యాపకురాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ఇర్షాద్ అలీ, కృష్ణ తేజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ ఇర్షాద్ అలీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. "ప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.c

## భద్రకాళి తీరాన నిరాశ పరిచిన 'రుద్రమ': నింగిలోకి వెళ్లకుండానే కుప్పకూలిన రాకెట్లు!

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఓరుగల్లులో నిర్వహించిన ప్రతిష్టాత్మక 'రుద్రమ' రాకెట్ ప్రయోగం ఆదిలోనే హంసపాదులా మారింది. భద్రకాళి చెరువు తీరంలో విద్యార్థులు, నగరవాసుల సమక్షంలో చేపట్టిన రెండు రాకెట్ ప్రయోగాలు వరుసగా విఫలం కావడంతో అందరినీ నిరాశకు గురిచేశాయి.జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఏటిడిఆర్ఎల్ బృందం 'రుద్రమ' పేరుతో రూపొందించిన మోడల్ రాకెట్లను ప్రయోగించేందుకు సర్వం సిద్ధం చేసింది.మొదటి ప్రయత్నం: తొలుత ఒక బుల్లి రాకెట్‌ను ప్రయోగించగా, అది కేవలం కొన్ని అడుగుల ఎత్తు మాత్రమే ప్రయాణించి, సాంకేతిక లోపంతో పక్కనే నేలకూలింది.రెండవ ప్రయత్నం: మొదటి విఫలం నుండి తేరుకుని, మరికొద్ది నిమిషాల్లోనే మరో రాకెట్‌ను ప్రయోగించారు. అయితే, ఇది కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. లాంచ్ అయిన కొద్దిసేపటికే దిశ తప్పి భద్రకాళి చెరువులో పడిపోయింది.శుక్రవారం సక్సెస్.. శనివారం ఫెయిల్!

విశేషమేమిటంటే, ఇదే బృందం శుక్రవారం నిర్వహించిన ప్రయోగాత్మక పరీక్ష (ఫ్రీఖుశ్రీ =బఅ) అత్యంత విజయవంతమైంది. అప్పుడు రాకెట్ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంతో శనివారం నాటి ఈవెంట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కానీ, అసలు ఈవెంట్ సమయానికి సాంకేతిక సమస్యలు తలెత్తడం నిర్వహకులను ఇరకాటంలో పడేసింది.సాంకేతిక లోపమే కారణమా?సాధారణంగా మోడల్ రాకెట్ ప్రయోగాల్లో వాతావరణ పీడనం, గాలి వేగం లేదా ప్రొపెల్లెంట్ (ఇంధనం) మండే క్రమంలో వచ్చే చిన్నపాటి తేడాల వల్ల ఇలాంటి వైఫల్యాలు సంభవిస్తాయి. "ప్రయోగాలు అంటేనే గెలుపోటముల సమాహారం. ఈ వైఫల్యం నుండి నేర్చుకుని భవిష్యత్తులో మరిన్ని మెరుగైన ఆవిష్కరణలు చేయాలి" అని అక్కడ ఉన్న కొందరు సైన్స్ నిపుణులు అభిప్రాయపడ్డారు.

## షాద్‌నగర్‌లో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన

**పాల్గొన్న కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**

షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్:షాద్‌నగర్ పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ మరియు పరివార దేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. స్థానిక భక్తులు, సేవలాల్ మహారాజ్ అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ మహోత్సవంలో కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని సేవలాల్ మహారాజ్ విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సేవలాల్ మహారాజ్ సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచిన మహానుభావుడని, ఆయన బోధనలు సమాజంలో ఐక్యత, నీతి, సేవా భావం పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.వేద మంత్రోచ్ఛారణల మధ్య, సంప్రదాయ పూజా కార్యక్రమాలతో విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కులపెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతం చేశారు.

## పదవి విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘనంగా సన్మానం

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**

"పదవి విరమణ" నేపథ్యంలోని వారి వివరాలు యేలేటి ఇంద్రకరణ్ రెడ్డి, ఎస్.ఐ, ఆర్మూర్ పీ స్, అటాచ్మెంట్ పోలీస్ కంట్రోల్ రూమ్, నిజామాబాద్ పోలీస్ శాఖలో ( 42) సం॥ ల సర్వీసు పూర్తి చేసి "పదవి విరమణ" పొందినారు.శనివారంపదవి విరమణ వీడ్కోలు కార్యాక్రమం పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ( సి టి సి )జాన్కంపేట్, యందు నిర్వహించడం జరిగింది. వీరికి శాలువలతో సత్కరించి" పదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేటు(జ్ఞాపికలతో) " ఘనంగా సత్కరించడం జరిగినది.ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా జడ్జి భరత్ లక్ష్మి, మరియు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, హాజరు కావడం జరిగింది.పోలీస్ కమిషనర్ మాట్లాడుతు పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గొప్పవిషయమని ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని, మీరు పోలీస్ డిపార్టుమెంటు కు చేసిన సేవలు ఎంతో ఘననీయమని పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని, మీరు మరియు మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు.ఈ వీడ్కోళ్లు సందర్భంగా నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వరెడ్డి నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ,ఏ సీ.పీలు , ప్రకాష్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, రిజర్వు ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు,సతీష్, మరియు తిరుపతి, మరియు పదవి విరమణ వారి కుటుంబ సభ్యులు హజరుకావడం జరిగింది.

## ప్రాణాలు తీస్తున్న షాద్‌నగర్ చౌరస్తా విస్తరణకు తక్షణ చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తీవ్రం

**రోడ్డు ప్రమాదాల్లో మృతుల స్మరణార్థం కొవ్వొత్తుల ర్యాలీ-అధికారులపై బీసీ జన సేన, తెలంగాణ విద్యావంతుల వేదిక ఘాటుగా డిమాండ్**

షాద్‌నగర్ చౌరస్తా విస్తరణ కోసం చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీసీ జన సేన, తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో శనివారం సాయంకాలం చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గతంలో ఇదే చౌరస్తాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి స్మరణార్థం నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి, "చౌరస్తా విస్తారణ ఉద్యమకారుడు ఆర్ ఎన్ రాము" తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకుడు టీజీ శ్రీనివాస్, బీసీ జన సేన జాతీయ నాయకుడు కత్తి చంద్రశేఖర అప్ప నాయకత్వం వహించారు. బీసీ జన సేన నాయకురాలు స్రవంతి (రిటైర్డ్ టీచర్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో పలువురు నాయకులు, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకుడు టీజీ శ్రీనివాస్ మాట్లాడుతూ, "షాద్‌నగర్ చౌరస్తా వద్ద సరైన రోడ్డు విస్తరణ లేకపోవడం వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. నిర్లక్ష్యం కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చట్టపరంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టి ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలి" అని డిమాండ్ చేశారు.ఉద్యమకారుడు ఆర్ ఎన్ రాము చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల శ్రేయస్సు కోసమేనని, ఇది ఎవరి వ్యక్తిగత స్వార్థం కాదని, ప్రజల భద్రత కోసం యువత ముందుకు రావడం అభినందనీయం అని ఆయన పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఇలాంటి ఉద్యమాలు మరింత బలపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ రాములు , నరసింహులు, రవీందర్, బీసీ జన సేన నాయకులు మేకల వెంకటేష్, మల్గాసి నరసింహులు ముదిరాజ్, విద్యార్థిని చిన్నారి శ్వేత తదితరులు పాల్గొని మృతులకు నివాళులు అర్పించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే జోక్యం చేసుకొని షాద్‌నగర్ చౌరస్తా మరియు మెయిన్ రోడ్ విస్తరణ పనులను ప్రారంభించి మరిన్ని ప్రాణనష్టాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని వారు గట్టిగా కోరారు.

## ప్రభుత్వ జనరల్ ఆస్తుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్, సీ.పీ

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శనివారం ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్యసందర్శించారు. అంతకుముందు మాతాశిశు ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ యూనిట్ లతో కూడిన భవన సముదాయాన్ని పరిశీలించారు. సుదీర్ఘ కాలం నుంచి పలు పనులు పెండింగ్ లోనే ఉండడం గమనించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఒకింత అసహనం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జీ.జీ.హెచ్ లో కొనసాగుతున్న ప్రసూతి సేవల విభాగాన్ని వెంటనే ఎం.సీ.హెచ్ లోకి మార్చాలని ఆదేశించారు.అనంతరం జీజీహెచ్ లో ఆసుపత్రి పనితీరుపై సంబంధిత వైద్యులతో ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్ష జరిపారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, కొత్తగా అందుబాటులోకి వచ్చిన సౌకర్యాలు, ఇంకనూ సమకూర్చాల్సి ఉన్న సదుపాయాలు తదితర వాటి గురించి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వైద్య విభాగాల అధిపతులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చాలని, అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తామని సూచించారు. వివిధ వైద్య సేవల కోసం ప్రతిరోజు 2000 మంది వరకు అవుట్ పేషంట్ రోగులు జీజీహెచ్ కు వస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని విభాగాల పనితీరు మెరుగుపడేలా చూడాలన్నారు. అన్ని విభాగాలలో 180 మంది వైద్యులు, సరిపడా సిబ్బందితో పాటుఅధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు జీజీహెచ్ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మేజర్,మైనర్ సర్జరీలతో పాటు షుగర్, బీపీ, డెంగ్యూ, మలేరియా, థైరాయిడ్ వంటి వ్యాధి నిర్ధారణ టెస్టులు ఉచితంగా చేస్తారని, ప్రైవేట్ ఆసుపత్రుల్లోవీటికి వేల రూపాయల రుసుము వసూలుచేస్తారని అన్నారు. అన్ని విభాగాలలో ప్రైవేట్ తో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నిపుణులైన వైద్యులు, వారికి అనుబంధంగా వైద్య విద్యను అభ్యసిస్తున్న మెడికోలు ఉన్నారని గుర్తు చేశారు.రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా జీజీహెచ్ లో కీలు మార్పిడి శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తుండడం జరుగుతోందని, డెంటల్ విభాగం ఆధ్వర్యంలో ఎంతో ఖర్చుతో కూడుకుని ఉన్న సర్జరీలను కూడా స్థానికంగా చేస్తున్నారని అన్నారు. విద్యా, వైద్య రంగాల పని తీరును మరింతగా మెరుగుపర్చాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ముందుకెళ్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆసుపత్రికి అవసరమైన ఆధునాతన వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయిస్తున్నామని గుర్తు చేశారు. కొంతమంది సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించడం లేదని ఫిర్యాదులు సక్రమంగా నిర్వహించడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రత్యేకించి బయో మెట్రిక్ హాజరు వేసుకుని వెళ్ళిపోతున్న సిబ్బందిపై గట్టి నిఘా ఉంచాలన్నారు. సమీక్షలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి .

## దేశవ్యాప్తంగా హెచ్‌పివి టీకాను ప్రారంభించిన ప్రధాని మోడి




రాజస్థాన్ : దేశవ్యాప్తంగా హెచ్‌పివి టీకా కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈరోజు ఉదయం రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు, నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా కేంద్రం హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా 14 సంవత్సరాల బాలికలకు 'గార్డాసిల్' అనే టీకాను ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వనున్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పీవీ టైప్ 16, 18తో పాటు టైప్ 6, 11 రకాల నుంచి ఇది రక్షణ కల్పించనున్నట్లు కేంద్రం వివరించింది. ఆంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబు విజయనగరం జిల్లా రావివలసలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తెలంగాణలో మంత్రి దామోదర రాజనర్సింహ హైదరాబాద్‌లోని కోఠిలో ప్రారంభిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 6.75 లక్షల మందికి ఈ వ్యాక్సిన్ పంపిణీ చేస్తారు.

## తుది 'జాబితా' విడుదల.. ఓటర్లలో టెన్షన్!



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగనున్న తరుణంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముగింపు దశకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సమగ్ర ఓటర్ల జాబితా సవరణ(ఎస్ఐఆర్)లోని తుది ఓటర్ల జాబితా శనివారం అందుబాటులోకి వచ్చింది. ఈ జాబితాను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడానికంటే ముందే నేరుగా పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించడంతో రాష్ట్రవ్యాప్తంగా ఒక్కసారిగా కలకలం చెలరేగింది. తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో సరిచూసుకునేందుకు ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివస్తుండటంతో అన్ని జిల్లాల్లోనూ కోలాహలం నెలకొంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం తెల్లవారుజాము నుంచే ఓటర్ల జాబితా హార్డ్ కాపీలను జిల్లా మేజిస్ట్రేట్లు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు చేరవేశారు. అక్కడి నుంచి బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) విడతల వారీగా ఈ జాబితాలను సేకరించి, ఆయా కేంద్రాల్లో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచారు. ముఖ్యంగా ఈ సవరణ ప్రక్రియలో దాదాపు 60 లక్షల మంది ఓటర్ల పేర్లపై సందిగ్ధత నెలకొనడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న ఈ ప్రక్రియలో భాగంగా ఈ పేర్లను 'పరిశీలన' విభాగంలో ఉంచారు. తాజాగా విడుదలైన తుది జాబితాలో వారిలో ఎంతమంది పేర్లు మనుగడలో ఉన్నాయి? ఇంకెంతమంది పేర్లు తొలగించారనే అంశం ఇప్పుడు రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో జాబితా అప్‌లోడ్ అయ్యేలోపు క్షేత్రస్థాయిలో పారదర్శకతను పెంచేందుకే ఆఫ్‌లైన్ పద్ధతికి ప్రాధాన్యత ఇచ్చామని ఎన్నికల సంఘం స్పష్టం చేసినప్పటికీ, ఓటర్లలో నెలకొన్న ఉత్కంఠ కారణంగా పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరుతున్నారు. తమ ఓటు హక్కు సురక్షితంగా ఉందో లేదోనన్న ఆందోళన ఓటర్లలో వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ పరిణామం బెంగాల్ రాజకీయ వర్గాల్లో సెగలు పుట్టిస్తోంది. తుది జాబితా వెలువడటంతో అటు అధికార, ఇటు ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు అప్రమత్తమయ్యారు. ప్రతి నియోజకవర్గంలోనూ బూత్‌ల వారీగా డేటాను విశ్లేషించేందుకు పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయికి చేరుకున్నారు. ఓట్ల తొలగింపుపై అప్పుడే ఆరోపణలు, ప్రత్యారోపణలు మొదలయ్యాయి. స్వల్ప మార్పులు కూడా గెలుపోటములను శాసించే అవకాశం ఉండటంతో, తమ పార్టీ మద్దతుదారులైన ఓట్లర్ల పేర్లను నిర్ధారించుకునే పనిలో పడ్డారు. ఎన్నికల సంఘం మాత్రం పారదర్శకతే తమ ప్రథమ కర్తవ్యమని పునరుద్ఘాటించింది. అర్హులైన ఓటర్ల పేర్లు ఎవరివైనా జాబితాలో లేకపోయినా లేదా ఏవైనా తప్పులున్నా తక్షణమే ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఆశ్రయించవచ్చని అధికారులు సూచించారు.

## ఐదు రాష్ట్రాల పోలింగ్: ఎన్నికల నగారాకు సన్నాహాలు



న్యూఢిల్లీ: దేశంలో ఎన్నికల కోలాహలం మొదలుకానుంది. కేరళ సహా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ మార్చి మూడో వారంలో వెలువడనున్నట్లు సంకేతాలు అందుతున్నాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం ఇప్పటికే క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించింది. కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషిలతో కూడిన ఈ బృందం తమిళనాడు పర్యటన ముగించుకుని ఢిల్లీకి చేరుకుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం తన తదుపరి పర్యటనను మార్చి 5, 6 తేదీల్లో కేరళలో కొనసాగించనుంది. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో చోటుచేసుకున్న సందిగ్ధత కారణంగా, తుది ఓటర్ల జాబితాను నేడు (శనివారం) ప్రచురించాలని అధికారులు నిర్ణయించారు. బెంగాల్ పర్యటన తేదీలను కమిషన్ ఇంకా ఖరారు చేయాల్సి ఉంది. కాగా ఎన్నికల నగారా మోగనున్న తరుణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మార్చి 6న జరగాల్సిన ప్రధాని కేరళ పర్యటన ఇప్పుడు మార్చి 11కి వాయిదా పడింది. ఈ పర్యటన ముగిసిన తర్వాతే కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. కేరళ పర్యటనలో భాగంగా ఎర్నాకులం కలూర్ స్టేడియంలో ఎన్డీఏ ఎన్నికల మేనిఫెస్టోను ప్రధాని విడుదల చేయనుంది. దీంతో పాటు మెరైన్ డ్రైవ్‌లో ధీవర సభ నిర్వహించే కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. రైల్వే శాఖకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలపై ఈ పర్యటనలో అధికారిక ప్రకటన వెలువడనుంది. మార్చి 14న అస్సాంలో కొత్త ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించేందుకు ప్రధాని వెళ్లనున్నారు. ఎన్నికల ప్రక్రియను వీలైనంత తక్కువ సమయంలో, సమర్థవంతంగా పూర్తి చేయడమే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం అడుగులు వేస్తోంది. గతంలో 2021లో ఎనిమిది విడతలుగా సుదీర్ఘంగా జరిగిన పశ్చిమ బెంగాల్ ఎన్నికలను ఈసారి కేవలం మూడు లేదా నాలుగు విడతల్లోనే ముగించాలని కమిషన్ యోచిస్తోంది. అయితే కేరళలో ఒకే విడతలో పోలింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాని పర్యటనలు, పరిపాలనాపరమైన లాంఛనాలు పూర్తికాగానే మార్చి 15 తర్వాత ఏ క్షణమైనా ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నాయని తెలుస్తోంది.

## ఘోర ప్రమాదం...
## కూలిన వైమానిక విమానం.. 12 మంది మృతి..!

న్యూఢిల్లీ: బొలీవియన్ రాజధాని లా పాజ్ సమీపంలోని ఎల్ ఆల్టో నగరంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బొలీవియన్ ఎయిర్ ఫోర్స్ హెర్క్యులస్ సి-130 విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో పన్నెండు మంది మృతి చెందారు. స్థానిక మీడియా (ఎల్ డెబర్, యునిటెల్) తెలిపిన వివరాల ప్రకారం, విమానం ల్యాండింగ్ లేదా టేకాఫ్ సమయంలో రన్‌వేపై నుంచి జారి.. సమీప రోడ్డుపై ల్యాండ్ అయింది. ఈ ప్రమాదంలో విమానం అనేక కార్లు, వాహనాలను ఢకొట్టడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదంలో కనీసం 12 మంది మరణించారని, ఆరుగురు గాయపడ్డారని సమాచారం. బొలీవియన్ పోలీసులు, అగ్నిమాపక దళాలు గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించాయి. విమానంలో ఉన్న వ్యక్తుల సంఖ్య, వారి పరిస్థితులపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# చేలు.. ఏఐ మేలు

### ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో 26 ఉత్తమ ఏఐ ఆవిష్కరణలు

ఢిల్లీలో ఇటీవల జరిగిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో భాగంగా వ్యవసాయం, అనుబంధ రంగాలకు ఉపకరించే ఏఐ ఆధారిత సాంకేతికతలపై వెలువడిన సంకలనం సర్వత్రా ఆసక్తి రేపుతోంది. మహారాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఏఐ--అగ్రిటెక్ ఇన్నోవేషన్ సెంటర్, వాధ్వానీ ఏఐ, ప్రపంచ బ్యాంకు, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) సహకారంతో రూపొందిన ఈ సంకలనంలో 13 దేశాల్లో వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న 260 ఆవిష్కరణల్లోంచి 26 ఉత్తమ ఏఐ వ్యవసాయ ఆవిష్కరణలను పొందుపరిచారు. రైతులకు వ్యవసాయ సూచనలు ఇచ్చేందుకు 13 ఏఐ సాంకేతికతలు, కోత అనంతరం, ట్రేసబిలిటీ, మార్కెట్ అవకాశాలపై 4, రుణ పరపతికి సంబంధించినవి 2, కార్బన్ మార్కెట్లపై 2, మరో 5 అభివృద్ధి దశలో ఉన్న ఏఐ సాంకేతికతల గురించి ఇందులో వివరించారు.

### కొన్ని ఏఐ వ్యవసాయ సాంకేతికతలు.. వాటి పనితీరు ఇలా..

మహారాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన 'మహా విస్తార్' మొబైల్ అప్లికేషన్లు, వెబ్ ప్లాట్‌ఫామ్స్, వాయిస్ బేస్డ్ సర?వసులను రైతులకు అందిస్తోంది. పంటల సాగు, పశువులు/ కోళ్లు/ చేపల రైతులకు అవసరమయ్యే అన్ని సేవలను స్థానిక భాషలో అందిస్తూ బహుళ ప్రాచుర్యం పొందింది. ఈ యాప్‌ను ఇప్పటికే 22 లక్షల రైతులు డౌన్‌లోడ్ చేసుకొని వాడుతున్నారు. రైతులు అడిగిన 15 లక్షల ప్రశ్నలకు ఏఐ సహకారంతో జవాబులు ఇచ్చారు.

డిజిటల్ జ్ఞానం తక్కువగా ఉండే చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే త్రీ--ఇన్--వన్ ఏఐ డిజిటల్ వ్యవస్థ 'ఫామ్‌బెటర్'. కెన్యా రూపొందించగా ఆఫ్రికా దేశాల రైతులు వాడుతున్నారు. 30% వరకు దిగుబడి పెరిగింది. 15% వరకు కోత అనంతర నష్టాలు



తగ్గాయి. తెలంగాణలో విత్తనోత్పత్తి రైతులకు ఉపయోగపడుతున్న ఏఐ ఆధారిత సీడ్ ఇంటెలిజెన్స్ డాష్‌బోర్డ్ వ్యవస్థ 'సీడ్‌వర్క్స్ కోపైలట్'. దీని ద్వారా 8 వేల హైబ్రిడ్ వరి విత్తన రైతులు లబ్ధి పొందారు. 17 ఏళ్ల అనుభవంగల డిజిటల్ గ్రీన్ సంస్థ రూపొందించిన ఏఐ అడ్వైజరీ ప్లాట్‌ఫామ్ 'ఫార్మర్‌చాట్'. 4 లక్షల మంది భారతీయ రైతులతోపాటు కెన్యా, నైజీరియా, ఇథియోపియా, బ్రెజిల్ రైతులు వాడుతున్నారు. దీని సాయంతో రైతులకు వ్యవసాయ విస్తరణ వ్యయం 35 డాలర్ల నుంచి ఒక డాలర్‌కు తగ్గింది. కాలిఫోర్నియా (అమెరికా)కు చెందిన 'స్పోర్‌కామ్'గాలిలోని క్రిములను కనిపెట్టి రానున్న చీడపీడల గురించి రైతులకు ముందస్తు సూచనలిస్తుంది. 4 కోట్ల ఎకరాల్లో వాడుతున్నారు. తెలుగు రాష్ట్రాలు సహా అనేక రాష్ట్రాల్లో 1.2 కోట్ల మంది రైతులకు డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ 'ఫీల్డ్‌వైజ్'ఏఐ సేవలందిస్తోంది. ప్రభుత్వ పథకాల అమలుకు కూడా దోహదపడుతోంది. పశువుల మెడలో సెన్సార్‌ను అమర్చడం ద్వారా జబ్బులను ముందే పసిగట్టేందుకు 'కౌ నెక్లెస్ సెన్సార్స్'సంస్థ ఏఐ సేవలందిస్తోంది. గుజరాత్‌కు చెందిన పరేఖ్ అగ్రిటెక్ ప్లాట్‌ఫామ్ డిజిటల్ మార్కెటింగ్ సేవలందిస్తోంది. రైతులు తమ ధాన్యానికి 5% నుంచి 7% అధిక ధర పొందుతున్నారు. పండ్ల నాణ్యతను గుర్తించి గ్రేడింగ్ చెయ్యడంలో 95% కచ్చితత్వంతో ఏఐ ఆధారిత పరికరం పంజాబ్ రైతులకు సేవలందిస్తోంది. సింగపూర్‌కు చెందిన 'టీఆర్ఎస్‌టీ01'సంస్థ దక్షిణాసియా దేశాల్లోని లక్షన్నర మంది రైతులకు ట్రేసబిలిటీ సేవలందిస్తోంది. 'ఖేత్‌స్కోర్'సంస్థ రైతు పరపతి సామర్థ్యాన్ని తెలియజెప్పే స్కోర్‌ను అందిస్తోంది. ఈ స్కోర్ ఆధారంగా రైతులు సులువుగా రుణాలు పొందవచ్చు. గులాబి పురుగు నుంచి పత్తిని కాపాడే ఏఐ స్మార్ట్ ఫెరమోన్ ట్రాప్ టెక్నాలజీని జాతీయ పత్తి పరిశోధనా సంస్థ రూపొందించింది. దీని సాయంతో 39% పురుగుమందుల వాడకం తగ్గింది. 18% దిగుబడి పెరిగింది. ఐసీఏఆర్ రూపొందించిన ఏఐ ఆధారిత సాయిల్ టెస్టింగ్ వ్యవస్థ 'వసుధ'. ద్రాక్ష తదితర పండ్ల తోటల్లో పురుగుమందుల పిచికారీ చేసుకోవడానికి ఉపయోగపడే ఏఐ ఆధారిత 'ఫామ్ గార్డియన్ రోవర్'వ్యవస్థ మహారాష్ట్రలో వినియోగిస్తున్నారు. దేశంలో 86% మంది చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడేలా రూపొందించిన మొబైల్ యాప్ ఆల్ట్ కార్బన్. నేలలోని 25 స్థూల, సూక్ష్మ పోషకాల స్థాయిని, వాతావరణ పరిస్థితులను మిళితం చేసి రైతులకు స్పష్టమైన సూచనలు చేసే విలక్షణ యాప్ ఇది. పశ్చిమ బెంగాల్‌లో 2,847 మంది వరి, తేయాకు రైతులు దీన్ని వాడటం ద్వారా 18% ఎరువుల వాడకం తగ్గించుకొని 20% నుంచి 32% మేరు దిగుబడి పెంచుకున్నారు.

### ఏఐతో సాగుకు సాయం...

వ్యవసాయ సంబంధ నిర్ణయాలు తీసుకోవడంలో, ఒడిదుడుకులను తట్టుకుంటూ దిగుబడులను పెంచుకోవడంలో కృత్రిమ మేధ దోహదపడుతోంది. వ్యవసాయ శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులు, రైతులతో కలసి ఆచరణాత్మక శాస్త్రీయ దృష్టితో రూపొందించే ఏఐ వ్యవస్థలు ప్రయోజనకరమైన డిజిటల్ సూచనలను అందించగలుగుతున్నాయి. కానీ సంప్రదాయ వ్యవసాయ విజ్ఞానానికి ఏఐ ప్రత్యామ్నాయం కాదు. ఈ సాంకేతికతలను సక్రమంగా అమలు చేస్తే వాతావరణ మార్పులను, ఒడిదుడుకులను తట్టుకునేందుకు దోహదపడతాయి.

# ఐపీఓ రివర్స్ గేర్!

**ఇన్వెస్టర్లకు ఈ ఏడాది నిరాశే...**
**కొత్తగా లిస్టయిన 32 షేర్లలో 60% నేల చూపులు..**
**ఇష్యూ ధర కంటే దిగువకు...**
**11 కంపెనీలు డిస్కౌంట్ ధరలో అరంగేట్రం**
**కళతప్పుతున్న ప్రైమరీ మార్కెట్...**

గత రెండు మూడేళ్లుగా రికార్డుల హోరుతో దలాల్ స్ట్రీట్‌లో దుమ్మురేపిన ఐపీఓ మార్కెట్.. కొత్త ఏడాదిలో కళతప్పుతోంది. ఈ ఏడాది కొత్తగా లిస్టయిన కంపెనీల షేర్లలో చాలా వరకు ఇష్యూ ధర కంటే దిగువకు పడిపోయి ఇన్వెస్టర్లకు నష్టాలు మిగిల్చాయి. అంతేకాదు, అరంగేట్రంలో తుస్సుమనిపిస్తుండటంతో లిస్టింగ్ లాభాల కోసం ప్రైమరీ మార్కెట్ వెంటపడే మదుపరులకు నిరాశ తప్పడం లేదు. ఏదైనా కంపెనీ ఐపీఓకు వస్తోందంటే మార్కెట్లో ఎక్కడలేని ఉత్సాహం ఉరకలెత్తేది. బంపర్ లిస్టింగ్‌లతో ఇన్వెస్టర్లకు లాభాల పంటే. మరిప్పుడో.. లాభాల సంగతి అటుంచితే.. ఎరక్కపోయి ఇరుక్కుపోయాం అంటూ ఇన్వెస్టర్లు గగ్గోలు పెట్టే పరిస్థితి. 2026లో ఇప్పటిదాకా ప్రధాన ఎక్ష్?ంచంజీల తో పాటు ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌లో 32 కంపెనీ లు నిధుల సమీకరణ చేపట్టాయి. ఇందులో 11 కంపెనీలు నష్టా లతో అరంగేట్రం చేశాయి. 21 కంపెనీలు లాభాలతో లిస్టయినప్పటికీ.. చివరికి తొలిరోజున లాస్‌లోనే ముగిశాయి. అన్నింటికంటే అందోళనకరమైన అంశం ఏంటంటే.. 60% (19) కంపెనీల షేర్లు ఇప్పుడు ఇష్యూ ధర కంటే దిగువకు పడిపోవడం రివర్స్ ట్రెండ్‌కు అద్దం పడుతోంది.

### గతేడాది ఘనం...

ఈ ఏడాది ఇప్పటిదాకా ప్రీమియంతో లిస్టయిన 21 కంపెనీల్లో కేవలం 8 కంపెనీల షేర్లు మాత్రమే రెండంకెల్లో లాభాలు అందించాయి. గతేడాది ఇదే కాలంలో 18 స్టాక్స్ రెండంకెల వృద్ధితో అరంగేట్రం చేశాయి. మార్కెట్లో ప్రతికూల సెంటిమెంట్‌ను ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2026లో సగటు లిస్టింగ్ లాభం 8% కావడం దీనికి నిదర్శనం. కాగా, ఎస్ఎంఈ విభాగంలో లిస్టయిన అన్ని రంగాల్లోనూ ఈ ఏడాది ప్రతికూల పనితీరు కనబడుతోంది. అన్నింటికంటే తీవ్రంగా యజూర్ ఫైబర్స్ షేరు ఐపీఓ ధరతో పోలిస్తే 70 శాతం దిగువన ట్రేడవుతోంది. అరిటాస్ వినైల్, నర్మదేష్ బ్రాస్ ఇండస్ట్రీస్, విక్టరీ ఎలక్ట్రిక్ వెహికల్స్, ఆర్మర్ సెక్యూరిటీ, కనిష్క్ అల్యూమినియం షేర్లు ఇష్యూ ధరతో పోలిస్తే 42%-66%




కిందికి జారడం ఎస్ఎంఈ కౌంటర్లో కరెక్షన్ తీవ్రతను సూచిస్తోంది.

### ప్రధాన ఇష్యూలు అంతంతే..

ఈ ఏడాది తొలి రెండు నెలల్లో ప్రధాన ఎక్ష్?ంచంజీల్లో (మెయిన్ బోర్డ్) ఐపీఓల జోరు కూడా తగ్గింది. కేవలం 5 కంపెనీలు మాత్రమే లిస్టింగ్ బాట పట్టాయి. ఇందులో కేవలం రెండు కంపెనీలు.. భారత్ కోకింగ్ కోల్ (44.6% లాభం), అమాగీ మీడియా ల్యాబ్స్ (6.9%) మాత్రమే లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇష్యూ ధరతో పోలిస్తే ఫ్రాక్టల్ ఎనలిటిక్స్ 10.1%, ఆయ్ ఫైనాన్స్ 1% షాడోఫ్యాక్స్ టెక్నాలజీస్ 4.3% నష్టాల్లో ఉన్నాయి. కాగా, 2025 తొలి రెండు నెలల్లో 50 లిస్టింగ్‌లు నమోదు కాగా, ఈ ఏడాది 32 ఇష్యూలు మార్కెట్లను తాకాయి. పబ్లిక్ ఆఫర్ల పరంగా 2025లో రికార్డుల మోత మోగింది. ఏకంగా 373 ఐపీఓలు వరుసకట్టాయి. ఇందులో 270 ఎస్ఎంఈ ఇష్యూలు కాగా, 103 మెయిన్ బోర్డ్ లిస్టింగ్‌లు ఉన్నాయి. అయితే, 2024లో అత్యధికంగా సగటు లిస్టింగ్ లాభాలు 49% నమోదయ్యాయి. 2025లో ఇది 10.6 శాతంగా ఉంది.

### మెరుపులు రెండే..


మొత్తం 32 లిస్టెడ్ కంపెనీల్లో 13 స్టాక్స్ మాత్రమే ఇష్యూ ధరపైన కదలాడుతున్నాయి. ఇందులో గ్రోవర్ జ్యుయెల్స్ ఐపీఓ ఇన్వెస్టర్లకు 95 శాతం లాభాలను పంచింది. కేఆర్ఎం ఆయుర్వేద, అక్రిషన్ న్యూట్రేవేద, భారత్ కోకింగ్ కోల్ వరుసగా 52%, 49%, 45% చొప్పున దూసుకెళ్లాయి. భారత్ కోకింగ్ కోల్ (97.5%), ఈ టూ ఈ ట్రాన్స్‌పోర్టేషన్ (90%).. లిస్టింగ్‌లో జిగేల్‌మన్నవి ఈ రెండే. గతేడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో లిస్టింగ్‌లను చూస్తే, ఆరు కంపెనీల షేర్లు 90% పైగా ప్రీమియంతో బంపర్ లాభాలందించడం విశేషం.

# యువతలో మానసిక అనారోగ్యం!

**18-34 ఏళ్లలోపు వారిలో అధికంగా సమస్యలు**
**సేపియన్ ల్యాబ్స్ 'గ్లోబల్ మైండ్ హెల్త్'నివేదికలో వెల్లడి**
**84 దేశాలకు గాను భారత్‌కు 60వ స్థానం**

న్యూఢిల్లీ: ఆధునిక కాలంలో కుటుంబ బంధాలు బలహీనపడడం, జీవన శైలి మారిపోవడం, స్మార్ట్‌ఫోన్లు యువత మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. కుంగుబాటుకు గురి చేస్తున్నాయి. ప్రపంచమంతటా ఈ పరిణామం నెలకొంది. భారత్ సైతం ఇందుకు మినహాయింపు కాదు. దేశంలో 18 నుంచి 34 ఏళ్లలోపు యువతలో మానసిక అనారోగ్య సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి. మానసిక ఆరోగ్య గణన(ఎంహెచ్‌క్యూ) ర్యాకింగ్‌లో 84 దేశాలకుగాను భారత్‌కు 60వ స్థానంలో నిలిచిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అమెరికా చెందిన సేపియన్ ల్యాబ్స్ 'గ్లోబల్ మైండ్ హెల్త్'పేరిట ఈ అధ్యయనం నిర్వహించింది. తాజాగా తమ నివేదికను విడుదల చేసింది. భారతీయ యువతలో మానసిక ఆరోగ్యం దిగవ స్థాయిలో ఉన్నట్లు తేతి?చచెప్పింది. దేశంలో 55 ఏళు దాటిన పెద్దలతో పోలిస్తే 18--34 ఏళ్ల యువతలోనే ఈ సమస్య ఎక్కువగా ఉన్నట్లు పేర్కొంది.

సేపియన్ ల్యాబ్స్ అధ్యయనం ప్రకారం.. భారతీయ యువత సగటు ఎంహెచ్‌క్యూ స్కోర్ 33గా ఉంది. వారు 'బాధల్లో ఉన్న, కష్టపడుతున్న'కేటగిరీలో నిలిచారు. 55 ఏళ్లు దాటిన పెద్దల సగటు స్కోర్ దాదాపు 100గా ఉండడం గమనార్హం. వారు 'జీవితాన్ని చక్కగా నిర్వహించుకుంటున్న, విజయవంతమైన' కేటగిరీలో ఉన్నారు. కోవిడ్--19 మహమ్మారి మొదలైన తర్వాత యువతలో మానసిక అనారోగ్య సమస్యలు పెరిగిపోయాయని, వారు ఇప్పటికీ పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి చేరుకోలేదని సేపియన్ ల్యాబ్స్ వ్యవస్థాపకులు, చీఫ్ సైంటిస్టు తార త్యాగరాజన్ చెప్పారు. 2019 నుంచి తాము అధ్యయనం కొనసాగిస్తున్నామని, 55 ఏళ్లు దాటినవారి మెంటల్ హెల్త్‌లో పెద్దగా మార్పులు లేవని వెల్లడించారు. వారి ఎంహెచ్‌క్యూ స్కోర్ స్థిరంగా ఉందని స్పష్టంచేశారు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే అన్ని దేశాల్లో పెద్దల కంటే 18--34 ఏళ్ల యువతే మానసిక అనారోగ్య సమస్యలు ఎక్కువగా ఎదుర్కొంటోంది. చీకటి ఖండంగా భావించే ఆఫ్రికాలోని ఘన, నైజీరియా, జింబాబ్వే, కెన్యా, టాంజానియా తదితర దేశాల్లోని యువతలో మానసిక అనారోగ్య సమస్యలు తక్కువగా ఉన్నట్లు తేలింది. అంటే వారిలో




మెంటల్ హెల్త్ మెరుగ్గానే ఉన్నట్లు స్పష్టమవుతోంది. జపాన్, తైవాన్, హాంకాంగ్, యునైటెడ్ కింగ్‌డమ్(యూకే), చైనా యువతలో మెంటల్ హెల్త్ ఏమాత్రం బాగా లేదని అధ్యయనం తెలియజేసింది రెండేళ్లపాటు ఈ సర్వే నిర్వహించారు. 84 దేశాల్లో 10 లక్షల మందికిపైగా ప్రజలను ప్రశ్నించారు. ఇంటర్నెట్ ద్వారా వారి అభిప్రాయాలు సేకరించారు. వీరిలో వేర్వేరు వయసులకు చెందినవారు ఉన్నారు. ఆధునిక జీవితం యువత మానసిక ఆరోగ్యంపై కొంత ప్రతికూల ప్రభావం చూపుతున్నట్లు గుర్తించారు. సంపన్న, అభివృద్ధి చెందిన దేశాల్లోనూ యువతలో కుంగుబాటు లక్షణాలు కనిపిస్తున్నాయి. వారి మానసిక ఆరోగ్యం క్రమంగా దిగజారుతోంది. భారత్‌లో 18--34 ఏళ్ల యువతలో 64 శాతం మంది తాము కుటుంబ సభ్యులతో చక్కటి సంబంధాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. 55 ఏళ్లు దాటివారిలో 78 శాతం మంది ఇదే మాట చెప్పారు.

అధికంగా ఆదాయం ఆర్జిస్తున్నవారి కంటే కుటుంబంతో కలిసి ఉన్నవారే మానసికంగా ఆరోగ్యంగా ఉంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా సగటున 14 ఏళ్లకు మొదటిసారిగా స్మార్ట్‌ఫోన్ ఉపయోగిస్తుండగా, భారత్‌లో సగటున 16.5 ఏళ్లకు స్మార్ట్‌ఫోన్ వాడకం ప్రారంభిస్తున్నారు. ఇండియాలో 55 ఏళ్లు దాటినవారిలో కేవలం 11 శాతం మంది అతిగా శుద్ధి చేసిన ఆహారం తీసుకుంటున్నారు. యువతలో మాత్రం ఏకంగా 44 శాతం మంది ఇలాంటి హానికర ఆహారం స్వీకరిస్తున్నారు. ప్రజల్లో మానసిక అనారోగ్య సమస్యలపై పశ్చిమ దేశాలు దృష్టి పెడుతున్నాయి. దీనిపై పరిశోధన, పరిష్కార మార్గాల కోసం ప్రతిఏటా నిధుల కేటాయింపులు పెంచుతున్నాయి. అమెరికా ప్రభుత్వం 2024లో ఇందుకోసం 2.2 బిలియన్ డాలర్లు వెచి?చంచింది. యూకే సైతం భారీగానే నిధులు ఖర్చుచేస్తోంది. అయినప్పటికీ ఆశించిన ఫలితాలు కనిపించడం లేదని నిపుణులు చెబుతున్నారు. మానసిక అనారోగ్యం విషయంలో కేవలం చికిత్సతో సరిపెట్టకుండా.. అందుకు మూల కారణం ఏమటన్నది పరిశోధిస్తున్నామని తార త్యాగరాజన్ తెలియజేశారు. కుటుంబ బంధాలు బలహీన పడడం, ఆధ్యాతి?మక అంశాలపై దృష్టి పెట్టకపోవడం, చిన్న వయసులోనే స్మార్ట్‌ఫోన్లకు బానిస కావడం, ఆరోగ్యకరమైన ఆహారాన్ని స్వీకరించకుండా.. అతిగా శుద్ధి చేసిన ఆహారం తీసుకోవడం వంటివి యువతకు ముప్పుగా పరిణమిస్తున్నాయ ని వివరించారు. జీవనశైలిలో మార్పులు చేసుకుంటే మానసిక ఆరోగ్యం తప్పకుండా మెరుగుపడుతుందని సూచించారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులతో అనుబంధం పెంచుకోవాలని చెప్పారు.

# టీ20 వరల్డ్ కప్: ఇంగ్లండ్ 'హ్యాట్రిక్'

## 'సూపర్-8'లో మూడో గెలుపు 4 వికెట్లతో ఓడిన న్యూజిలాండ్ విల్ జాక్స్ ఆల్‌రౌండ్ ప్రదర్శన




కొలంబో: న్యూజిలాండ్‌తో 'సూపర్ ఎయిట్స్' మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయానికి చివరి 3 ఓవర్లలో 43 పరుగులు కావాలి. స్పిన్‌కు బాగా అనుకూలిస్తూ బ్యాటింగ్‌కు కష్టంగా మారిన పిచ్‌పై ఇది అంత సులువు కాదనిపించింది. కానీ ఫిలిప్స్ వేసిన 18వ ఓవర్లో జాక్స్, రేహన్ కలిసి 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో సహా 22 పరుగులు రాబట్టి లెక్కను సులువు చేశారు. తర్వాతి 9 బంతుల్లో మరో 22 పరుగులు సాధించి మ్యాచ్‌ను ముగించారు. దాంతో 'సూపర్ ఎయిట్స్'లో ఆడిన మూడు మ్యాచ్‌లూ గెలిచి ఇంగ్లండ్ అగ్రస్థానంతో ముగించగా... గెలిస్తే నేరుగా సెమీస్ చేరే అవకాశాన్ని కివీస్ పోగొట్టుకుంది. శుక్రవారం జరిగిన పోరులో ఇంగ్లండ్ 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (28 బంతుల్లో 39; 4 ఫోర్లు, 1 సిక్స్), టీమ్ సీఫెర్ట్ (25 బంతుల్లో 35; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు. అనంతరం ఇంగ్లండ్ 19.3 ఓవర్లలో 6 వికెట్లకు 161 పరుగులు చేసి గెలిచింది. టామ్ బాంటన్ (24 బంతుల్లో 33; 3 ఫోర్లు, 1 సిక్స్), 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' విల్ జాక్స్ (18 బంతుల్లో 32 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్) కీలక ప్రదర్శన కనబర్చారు.

### ఓపెనర్లు మినహా...

తొలి వికెట్‌కు 42 బంతుల్లోనే 64 పరుగులు జోడించి ఓపెనర్లు సీఫెర్ట్, ఫిన్ అలెన్ (19 బంతుల్లో 29; 3 సిక్స్‌లు) కివీస్‌కు శుభారంభం అందించారు. ఆర్చర్ ఓవర్లో సీఫెర్ట్ వరుసగా 4, 4, 6 బాదడంతో పవర్‌ప్లేలో జట్టు 54 పరుగులు చేసింది. అయితే రెండు పరుగుల వ్యవధిలో ఓపెనర్లు వెనుదిరగ్గా, తర్వాతి బ్యాటర్లలో ఫిలిప్స్ ఒక్కడే చెప్పుకోదగ్గ పరుగులు సాధించాడు. ఇతర బ్యాటర్లంతా విఫలం కావడంతో న్యూజిలాండ్ తక్కువ స్కోరుకే పరిమితమైంది. తొలి వరల్డ్ కప్ మ్యాచ్ ఆడిన రేహన్ అహ్మద్ తన తొలి బంతికే రచిన్ రవీంద్ర (11)ను అవుట్ చేయడంతో జట్టు పతనం మొదలైంది. 38 పరుగుల వ్యవధిలో కివీస్ మిడిలార్డర్‌లో నాలుగు వికెట్లు కోల్పోయింది. ఆఖరి నాలుగు ఓవర్లలో జట్టు 27 పరుగులు మాత్రమే చేయగలిగింది.

### సమష్టి ప్రదర్శన...

ఛేదనలో ఇంగ్లండ్ ఓపెనర్లు సాల్ట్ (2), బట్లర్ (0) మరోసారి విఫలమయ్యారు. అయితే ఆ తర్వాత హ్యారీ బ్రూక్ (24 బంతుల్లో 26; 3 ఫోర్లు, 1 సిక్స్), బెతెల్ (16 బంతుల్లో 21; 4 ఫోర్లు) కలిసి కీలక పరుగులు జోడించారు. వీరిద్దరి తర్వాత బాంటన్ బాధ్యత తీసుకోగా, స్యామ్ కరన్ (22 బంతుల్లో 24; 2 ఫోర్లు, 1 సిక్స్) అండగా నిలిచాడు. అయితే ఈ ఇద్దరినీ కూడా తక్కువ వ్యవధిలో అవుట్ చేసి కివీస్ విజయంపై ఆశలు పెంచుకుంది. కానీ జాక్స్, రేహన్ అహ్మద్ (7 బంతుల్లో 19 నాటౌట్; 1 ఫోర్, 2 సిక్స్‌లు) కలిసి అంతా మార్చేశారు. 16 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో అభేద్యంగా 44 పరుగులు జోడించి జట్టును గెలిపించారు.

### స్వదేశానికి మ్యాట్ హెన్రీ...

కొలంబో: న్యూజిలాండ్ ప్రధాన పేస్ బౌలర్ మ్యాట్ హెన్రీ వ్యక్తిగత కారణాలతో స్వదేశానికి పయనమయ్యాడు. తన భార్య హోలీ రెండో బిడ్డకు జన్మనివ్వనుండటంతో ఆ సమయంలో కుటుంబంతో ఉండేందుకు హెన్రీ ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఇంగ్లండ్‌తో మ్యాచ్ తర్వాత అతను న్యూజిలాండ్‌కు బయల్దేరాడు. జట్టు హెడ్ కోచ్ రాబ్ వాల్టర్ ఈ విషయాన్ని వెల్లడించాడు. నేడు జరిగే పాక్, శ్రీలంక మ్యాచ్ ఫలితం తర్వాత కివీస్ సెమీస్‌కు చేరితే హెన్రీ మళ్లీ తిరిగి వచ్చి జట్టుతో కలుస్తాడు.

### స్కోరు వివరాలు


న్యూజిలాండ్ ఇన్నింగ్స్: సీఫెర్ట్ (స్టంప్డ్) బట్లర్ (బి) రషీద్ 35; అలెన్ (సి) బెతెల్ (బి) జాక్స్ 29; రచిన్ (సి) బెతెల్ (బి) రేహన్ 11; ఫిలిప్స్ (బి) జాక్స్ 39; చాప్‌మన్ (స్టంప్డ్) బట్లర్ (బి) రషీద్ 15; మిచెల్ (సి) జాక్స్ (బి) డాసన్ 3; సాంట్నర్ (నాటౌట్) 9; మెక్‌కోన్‌కీ (బి) రేహన్ 14; హెన్రీ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 3; మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 159. వికెట్ల పతనం: 1-64, 2-66, 3-97, 4-123, 5-133, 6-135, 7-152. బౌలింగ్: ఆర్చర్ 3-1-24-0, డాసన్ 4-0-32-1, కరన్ 1-0-10-0, రషీద్ 4-0-28-2, జాక్స్ 4-0-23-2, బెతెల్ 1-0-13-0, రేహన్ 3-0-28-2.

ఇంగ్లండ్ ఇన్నింగ్స్: సాల్ట్ (సి) సీఫెర్ట్ (బి) హెన్రీ 2; బట్లర్ (సి) సీఫెర్ట్ (బి) ఫెర్గూసన్ 0; బ్రూక్ (సి) మిచెల్ (బి) ఫిలిప్స్ 26; బెతెల్ (సి) ఫిలిప్స్ (బి) రచిన్ 21; బాంటన్ (సి) చాప్‌మన్ (బి) రచిన్ 33; కరన్ (సి) ఫిలిప్స్ (బి) రచిన్ 24; జాక్స్ (నాటౌట్) 32; రేహన్ (నాటౌట్) 19; ఎక్స్‌ట్రాలు 4; మొత్తం (19.3




ఓవర్లలో 6 వికెట్లకు) 161. వికెట్ల పతనం: 1-2, 2-2, 3-50, 4-58, 5-100, 6-117. బౌలింగ్: హెన్రీ 2.3-0-19-1, ఫెర్గూసన్ 2-0-14-1, సాంట్నర్ 4-0-29-0, మెక్‌కోన్‌కీ 1-0-13-0, ఫిలిప్స్ 4-0-43-1, రచిన్ 4-0-19-3, సోధి 2-0-21-0.

# సైబర్ భద్రతలో రాజీ లేదు



దేశవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టడానికి, జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంది. మెసేజింగ్ యాప్‌లకు సంబంధించి ప్రతిపాదించిన 'సిమ్ బైండింగ్' నిబంధనల్లో ఎటువంటి సడలింపు ఉండబోదని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు. ముఖ్యంగా వెబ్ ఆధారిత మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లకు విధించిన 6 గంటల ఆటోమేటిక్ లాగ్-అవుట్ నిబంధనను సడలించబోమని తేల్చి చెప్పారు.

### ఏమిటీ సిమ్ బైండింగ్? వినియోగదారులపై ప్రభావం?

టెలికాం సైబర్ సెక్యూరిటీ రూల్స్-2024 ప్రకారం వాట్సాప్, టెలిగ్రామ్.. మెసేజింగ్ యాప్‌లు ఇకపై వినియోగదారుడి ఫోన్‌లోని యాక్టివ్ సిమ్ కార్డుతో నిరంతరం అనుసంధానమై ఉండాలి. ఒకవేళ ఫోన్ నుంచి ఒరిజినల్ సిమ్ కార్డును తొలగించినా లేదా అది డీయాక్టివేట్ అయినా ఆ పరికరంలో మెసేజింగ్ సేవలు తక్షణమే నిలిచిపోతాయి. ల్యాప్‌టాప్ లేదా పీసీల్లో వాడే వెబ్ వెర్షన్లు ప్రతి 6 గంటలకు ఒకసారి ఆటోమేటిక్‌గా లాగ్-అవుట్ అవుతాయి. వినియోగదారులు క్యూఆర్ కోడ్ ద్వారా మళ్లీ ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధనలను పాటించడానికి ఇచ్చిన 90 రోజుల గడువు ఫిబ్రవరి 28, 2026తో ముగియనుంది. దీన్ని పొడిగించే ఆలోచన లేదని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డాట్) స్పష్టం చేసింది. 'జాతీయ భద్రతే మాకు ముఖ్యం. మోసాలను నివారించడానికి సిమ్ బైండింగ్ తప్పనిసరి. ఇందులో రాజీ పడే ప్రసక్తే లేదు' అని సింధియా పేర్కొన్నారు.

### ఏజీఆర్, స్పెక్ట్రమ్ వేలం

టెలికాం ఆపరేటర్లు కోరుతున్న సర్దుబాటు చేసిన స్థూల ఆదాయ (ఏజీఆర్) ఉపశమనంపై మంత్రి స్పందిస్తూ సుప్రీంకోర్టు తీర్పునకు లోబడే ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. వొడాఫోన్ ఐడియా తరహాలో ఏజీఆర్ ఉపశమనం కోరే ఏ సంస్థ అయినా న్యాయపరమైన మార్గాలనే అనుసరించాలని సూచించారు. మరోవైపు, తదుపరి స్పెక్ట్రమ్ వేలం కోసం ట్రాయ్ సిఫార్సులను సమర్పించిందన్నారు. వీటిని పరిశీలించి త్వరలోనే వేలం కాలక్రమాన్ని విడుదల చేస్తామని వెల్లడించారు.

### శాటిలైట్ ఇంటర్నెట్: స్టార్‌లింక్‌కు షరతులు

భారతదేశంలో శాటిలైట్ కమ్యూనికేషన్ సేవలను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ భద్రతా ప్రమాణాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తోంది. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్‌లింక్ ఇంకా అవసరమైన భద్రతా డెమోలను పూర్తి చేయలేదని మంత్రి తెలిపారు. భారత సరిహద్దుల వెలుపల ఇంటర్నెట్ సేవలను నిలిపివేసే సామర్థ్యం, నెట్‌వర్క్‌పై పూర్తి స్థాయి భద్రతా నియంత్రణ వంటి అంశాల్లో స్పష్టత వచ్చిన తర్వాతే స్పెక్ట్రమ్ కేటాయింపులు జరుగుతాయని వివరించారు.




# ఇక లాంఛనమే!

## కర్ణాటకపై ఓవరాల్‌గా 477 పరుగుల ఆధిక్యం హుబ్లీలో సీఎం ఒమర్ అబ్దుల్లా



హుబ్లీ: దేశవాళీ ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీ విజేత తేలే సమయం ఆసన్నమైంది. సీజన్ ఆసాంతం నిలకడైన ఆటతీరుతో ప్రధాన జట్లను ఓడిస్తూ ఫైనల్ చేరిన జమ్మూకశ్మీర్ జట్టు... తొలి రంజీ టైటిల్ అందుకోవడం ఇక లాంఛనమే! బ్యాటర్ల సమష్టి ప్రదర్శనకు... బౌలర్ల సంపూర్ణ సహకారం తోడవడంతో... కర్ణాటకతో జరుగుతున్న రంజీ ఫైనల్లో జమ్మూకశ్మీర్ జట్టు భారీ ఆధిక్యం సాధించింది. శుక్రవారం నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి జమ్మూకశ్మీర్ రెండో ఇన్నింగ్స్‌లో 57 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది.

ఓపెనర్ కమ్రాన్ ఇక్బాల్ (160 బంతుల్లో 94 బ్యాటింగ్; 11 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీకి చేరువకాగా... అబ్దుల్ సమద్ (70 బంతుల్లో 32; 4 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. 291 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని ఓవరాల్‌గా జమ్మూకశ్మీర్ జట్టు ప్రస్తుతం 477 పరుగుల ముందంజలో ఉంది. నేడు ఆటకు చివరి రోజు కాగా... చేతిలో 6 వికెట్లు ఉన్న జమ్మూకశ్మీర్ జట్టు మరెన్ని పరుగులు జోడిస్తుందో చూడాలి. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతోనే టైటిల్‌ను ఖరారు చేసుకోవాలని భావిస్తున్నట్లు జమ్మూకశ్మీర్ కెప్టెన్ పారస్ డోగ్రా ఇప్పటికే వెల్లడించిన నేపథ్యంలో... ఆ జట్టు వీలైనంత ఎక్కువసేపు బ్యాటింగ్ చేయడం ఖాయం. అదే జరిగితే... కర్ణాటక ముందు భారీ లక్ష్యం నిలవడంతో పాటు తగినంత సమయం ఉండదు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ప్రకారం జమ్మూకశ్మీర్ జట్టుకు టైటిల్ దక్కుతుంది.

### మయాంక్ ఒంటరి పోరాటం..

ఓవర్‌నైట్ స్కోరు 220/5తో శుక్రవారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన కర్ణాటక... చివరకు 93.3 ఓవర్లలో 293 పరుగులకు ఆలౌటైంది. మయాంక్ అగర్వాల్ (266 బంతుల్లో 160; 21 ఫోర్లు) ఒంటరి పోరాటం చేయగా... అతడికి సహచరుల నుంచి సరైన సహకారం లభించలేదు. కృతిక్ కృష్ణ (101 బంతుల్లో 36; 2 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. జమ్మూకశ్మీర్ బౌలర్లలో ఆఖిబ్ నబీ 5 వికెట్లతో సత్తాచాటగా... సునీల్ కుమార్, యుధ్‌వీర్ సింగ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. దీంతో జమ్మూకశ్మీర్ జట్టుకు 291 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది.

### ఖతర్నాక్ కమ్రాన్...

తొలి ఇన్నింగ్స్‌లో తోటివాళ్లంతా చక్కటి ఆటతీరు కనబరిస్తే... ఓపెనర్ కమ్రాన్ ఇక్బాల్ మాత్రం సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో సహచరులు ఆకట్టుకోలేకపోయినా... ఈసారి బాధ్యత తన భుజాలపై వేసుకొని ఇన్నింగ్స్‌ను నడిపించాడు. యావర్ హసన్ (1), శుభమ్ పుండిర్ (4), కెప్టెన్ పారస్ డోగ్రా (16) ఇలా ఒకరి తర్వాత ఒకరు పెవిలియన్‌కు వరుస కడుతున్నా... ఏమాత్రం తడబడకుండా చక్కటి షాట్‌లతో స్కోరు పెంచాడు. 89 బంతుల్లో హాఫ్‌సెంచరీ పూర్తి చేసుకున్న ఇక్బాల్... శతకానికి ఆరు పరుగుల దూరంలో నిలిచాడు. అతడితో పాటు సాహిల్ (16 బ్యాటింగ్; 2 ఫోర్లు) క్రీజులోఉన్నాడు. కర్ణాటక బౌలర్లలో ప్రసిధ్ 2 వికెట్లు తీశాడు.

### హుబ్లీలో జమ్మూకశ్మీర్ సీఎం

దేశవాళీల్లో ఇప్పటి వరకు ఒక్క పెద్ద టైటిల్ కూడా గెలవని జమ్మూకశ్మీర్ జట్టు తొలిసారి రంజీ ట్రోఫీ అందుకునేందుకు సిద్ధమైంది. ఈ మధుర క్షణాలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హుబ్లీ చేరుకున్నారు. గతంలో జమ్మూకశ్మీర్ క్రికెట్ జట్టుకు అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేసిన ప్రస్తుత బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ సహా... పలువురు ప్రముఖులు సైతం జమ్మూకశ్మీర్ జట్టును అభినందించేందుకు ఫైనల్‌కు విచ్చేయనున్నారు.

### స్కోరు వివరాలు

జమ్మూకశ్మీర్ తొలి ఇన్నింగ్స్: 584; కర్ణాటక తొలి ఇన్నింగ్స్: కేఎల్ రాహుల్ (సి) కన్హయ్య (బి) ఆఖిబ్ నబీ 13; మయాంక్ (ఎల్బీ) (బి) ఆఖిబ్ నబీ 160; పడిక్కల్ (సి) సమద్ (బి) సునీల్ 11; కరుణ్ నాయర్ (బి) ఆఖిబ్ నబీ 0; స్మరణ్ (సి) కన్హయ్య (బి) ఆఖిబ్ 0; శ్రేయస్ గోపాల్ (ఎల్బీ) (బి) యుద్‌వీర్ 27; కృతిక్ (ఎల్బీ) (బి) సాహిల్ 36; విద్యాధర్ (సి) (సబ్) కుండల్ (బి) సునీల్ 11; విజయ్ కుమార్ వైశాఖ్ (నాటౌట్) 17; శిఖర్ శెట్టి (ఎల్బీ) (బి) ఆఖిబ్ నబీ 0; ప్రసిధ్ (సి)సునీల్ (బి) యుధ్‌వీర్ 4; ఎక్స్‌ట్రాలు 14; మొత్తం (93.3 ఓవర్లలో ఆలౌట్) 293. వికెట్ల పతనం: 1-27, 2-56, 3-57, 4-57, 5-162, 6-241, 7-256, 8-278, 9-288, 10-293. బౌలింగ్: ఆఖిబ్ నబీ 23-7-54-5; సునీల్ కుమార్ 19-6-51-2; యుద్‌వీర్ సింగ్ 14.3-3-55-2; ఆబిద్ ముస్తాఖ్ 23-2-75-0; సాహిల్ లోత్రా 12-1-50-1; అబ్దుల్ సమద్ 2-0-5-0.

# దీపిందర్ గోయల్ కొత్త స్టార్టప్‌లో ఉద్యోగాలు




**జొమాటో వ్యవస్థాపకుడు, ఎటర్నల్ వైస్ చైర్మన్ దీపిందర్ గోయల్ తన హెల్త్-టెక్ స్టార్టప్ 'టెంపుల్' కోసం ఉద్యోగ నియామకాలను ప్రారంభించారు. తాజాగా సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' (గతంలో ట్విట్టర్)లో చేసిన పోస్టులో, మెషిన్ లెర్నింగ్ నుంచి న్యూరల్ డీకోడింగ్ పరిశోధకుల వరకు పలు ఇంజనీరింగ్ హోదాలకు అభ్యర్థులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అయితే, ఈ నియామక ప్రకటనలో శరీర కొవ్వు శాతాన్ని అర్హత ప్రమాణంగా పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. పురుషులు 16 శాతం కంటే తక్కువున్నవారు, మహిళలు 26 శాతం కంటే తక్కువ శరీర కొవ్వు ఉన్నవారే దరఖాస్తు చేసుకోవాలని గోయల్ స్పష్టం చేశారు.**

### ఏమిటీ 'టెంపుల్'?

ప్రస్తుతం పరిశోధన, ప్రోటోటైప్ దశలో ఉన్న 'టెంపుల్' అనేది ధరించదగిన (వేరబుల్) పరికరం. ఇది మెదడు రక్త ప్రవాహాన్ని ఖచ్చితంగా, రియల్ టైమ్‌లో, నిరంతరంగా కొలిచే ప్రయోగాత్మక పరికరం. గోయల్ ప్రకారం.. ఈ స్టార్టప్ ఎలైట్ అథ్లెట్ల కోసం అత్యాధునిక పనితీరు కొలిచే పరికరాన్ని అభివృద్ధి చేస్తోంది.

### ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యం

'టెంపుల్' స్టార్టప్ 'క్రాఫ్ట్', 'కేటగిరీ' పట్ల మక్కువ కలిగిన వ్యక్తులను కోరుకుంటోంది. అభ్యర్థులు కేవలం నైపుణ్యం కలిగిన ఇంజనీర్లు మాత్రమే కాకుండా, తమ శారీరక సామర్థ్యాలను మెరుగుపరచడానికి కృషి చేసే అథ్లెట్లుగా ఉండాలని గోయల్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రకటన వైరల్ కావడంతో సోషల్ మీడియాలో విభిన్న కామెంట్లు వ్యక్తమయ్యాయి. కొందరు గోయల్ ధైర్యవంతమైన ఆలోచనను ప్రశంసిస్తే, మరికొందరు శరీర కొవ్వు శాతం ఆధారంగా నియామకాలు చేపట్టడం సరైన ఫిల్టర్ కాదని అభిప్రాయపడ్డారు. "16 శాతం కంటే తక్కువ శరీర కొవ్వుతో ఎంబెడెడ్ సిస్టమ్స్ ఇంజనీర్ దొరకడం కష్టం" అని ఓ యూజర్ సరదాగా కామెంట్ చేశారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .